# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

RNI NO:TELTEL/2022/81794

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 112 శుక్రవారం, ఆగష్టు 15, 2025, పేజీలు - 8 వెల : 3/-







## ఆపరేషన్ సిందూర్

# అధికారులకు గ్యాలంటరీ అవార్డులు ప్రకటించిన కేంద్రం




**న్యూ ఢిల్లీ :** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ భద్రత కోసం ప్రాణాలను పణంగా పెట్టిన సైనికులకు కేంద్రం అవార్డులను ప్రకటించింది. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 16 మంది సరిహద్దు భద్రతా దళ సిబ్బందికి వారి ధైర్యసాహసాలు, అజేయమైన ధైర్యం, విధి పట్ల అంకితభావానికి కేంద్ర ప్రభుత్వం శౌర్య పతకాలను ప్రకటించింది. ఈ సైనికులందరూ పాకిస్తాన్‌పై భారత్ నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్'లో పాల్గొన్నారు. కొంతమంది సైనికులు శత్రువుల డ్రోన్లపై దాడి చేసి నేలమట్టం చేశారు. బీఎస్ఎఫ్ 2,290 కిలోమీటర్ల పొడవైన ఇండో-పాక్ అంతర్జాతీయ సరిహద్దులో గస్తీ నిర్వహిస్తుంది. పశ్చిమ భాగంలో నియంత్రణ రేఖ వద్ద సైన్యంతో పాటు బీఎస్ఎఫ్‌ను మోహరించింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో సిబ్బంది దృఢ సంకల్పం, అచంచల ధైర్యాన్ని ప్రదర్శించారని బీఎస్ఎఫ్ పేర్కొంది. వైస్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్ ఎయిర్ మార్షల్ నరనందేశ్వర్ తివారీ, వెస్ట్రన్ ఎయిర్ కమాండర్ ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా, డీజీ ఎయిర్ ఆపరేషన్స్ ఎయిర్ మార్షల్ అవధేష్ భారతితో సహా నలుగురు భారత వైమానిక దళ అధికారులకు ఉత్తమ యుద్ధ సేవా పతకాన్ని ప్రదానం చేయనున్నారు. భారత సైన్యంలోని నలుగురు అధికారులకు కీర్తి చక్ర, ఎనిమిది మంది అధికారులకు శౌర్య చక్రను ప్రదానం చేయనున్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఖచ్చితమైన దాడులు చేయడం, మన గగనతలాన్ని రక్షించడంలో కీలక పాత్ర పోషించినందుకు భారత వైమానిక దళానికి చెందిన 13 మంది అధికారులకు ప్రతిష్ఠాత్మక యుద్ధ సేవా పతకాలను ప్రకటించారు. ఎయిర్ వైస్ మార్షల్ జోసెఫ్ సువారెస్, ఏవీఎం ప్రజువల్ సింగ్, ఎయిర్ కమాండర్ అశోక్ రాజ్ ఠాకూర్ ఉన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ఉగ్రవాద సంస్థ ప్రధాన కార్యాలయాలు, సైనిక స్థావరాలను ధ్వంసం చేసిన తొమ్మిది మంది భారత వైమానిక దళ అధికారులకు వీర్ చక్ర అవార్డులను ప్రకటించారు. ఇది మూడవ అత్యున్నత శౌర్య పతకం. ఈ ఆపరేషన్‌లో భారత వైమానిక దళం కనీసం ఆరు పాకిస్తానీ విమానాలను కూల్చివేసింది. పాకిస్తాన్‌లోని లక్ష్యాలను చేధించే మిషన్లలో పాల్గొన్న ఫైటర్ పైలట్లు.. పాకిస్తాన్ దాడులను తిప్పికొట్టిన %వా%-400, ఇతర వైమానిక రక్షణ వ్యవస్థలను అద్భుతంగా నిర్వహించిన అధికారులు, సైనికులు సహా భారత వైమానిక దళానికి చెందిన 26 మంది అధికారులకు, వైమానిక దళ సభ్యులకు వైమానిక దళ పతకం (శౌర్యం) ఎంపిక చేశారు. అలాగే, 21 మంది సీబీఐ అధికారులకు విశిష్ట సేవల కింద రాష్ట్రపతి పోలీస్ పతకం, మెరిటోరియస్ సర్వీస్ కోసం పోలీస్ పతకం ప్రదానం చేయనున్నారు. కేంద్ర హోంమంత్రిత్వశాఖ ఈ సారి 1,090 మంది పోలీస్ సిబ్బంది వివిధ విభాగాల్లో పతకాలను ప్రకటించింది.

## రేవంత్ సర్కార్

### విఫలం అయింది : హరీష్ రావు



**హైదరాబాద్:** మాజీ మంత్రి హరీష్ రావు మరోసారి కాంగ్రెస్ సర్కార్‌పై ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక నిర్వహణలో వైఫల్యం చెందారని.. ఆయన ఆరోపించారు. రాష్ట్రం ప్రమాదకర ద్రవ్యోల్బణ స్థాయిలోకి ప్రవేశించిందని తెలిపారు. ఆయన (గురువారం) మీడియాతో మాట్లాడారు. తెలంగాణ వరుసగా రెండో నెల కూడా ద్రవ్యోల్బణంలోకి జారుకుందని హరీష్ రావు చెప్పుకొచ్చారు. ఆర్థిక వ్యవస్థ రివర్స్ గేర్‌లో ఉందనడానికి ఇది ప్రమాదకరమైన సంకేతమని తెలిపారు. డిమాండ్ కుప్పకూలిపోతున్నా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్క నుండి చూస్తోందని విమర్శించారు. ఆరోగ్యకరమైన వృద్ధిని నిర్ధారించడానికి భారత రిజర్వ్ బ్యాంక్ కూడా ద్రవ్యోల్బణాన్ని 2-6శాతం మధ్య ఉంచాలని లక్ష్యంగా పెట్టుకుందని సూచించారు. కానీ తెలంగాణ ఇప్పుడు 0 శాతం కంటే తక్కువగా ఉందని వివరించారు. గ్రామీణ, పట్టణ ద్రవ్యోల్బణం జూన్‌లో ఉంటే.. జూలైలో −0.44% కు పడిపోయిందని పేర్కొన్నారు. ఇది విజయం కాదు. ఆర్థిక రెడ్ అలర్ట్ ఆయన స్పష్టం చేశారు.

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

# ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల



**హైదరాబాద్:** తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు రూ.కోటి రూపా యలు విడుదల చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో ప్రస్తుతం కుండపోత వానలు కురుస్తోన్న సంగతి తెలిసిందే. భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని చెరువులు, నదులు, కాలువలు పొంగి పొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యాయి. వరదల వల్ల అనేక ప్రాంతాల్లో రోడ్డు మార్గాలు దెబ్బతిన్నాయి. మరో మూడు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా కుండపోత వానలు కురుస్తా యని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరి ంచడంతో తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో.. సహాయక చర్యల నిమిత్తం ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల చేసింది. తెలంగాణ వ్యాప ్తంగా కురుస్తోన్న కుండపోత వానల నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం నాడు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీఎస్ కె.రామకృష్ణరావుతో పాటు జిల్లా కలెక్టర్లు కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ఆయా జిల్లాలోని పరిస్థితిపై కలెక్టర్లను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. అలానే ముంపు, లోతట్టు ప్రాంతాల్లో చేపట్టాల్సిన రక్షణ,సహాయక చర్యలపై అధికా రులకు సూచనలు చేశారు. కీలక ఆదేశాలు జారీ చేశారు. మరో మూడు రోజుల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించిన నేపథ్యంలో అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి సూచించారు. సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయలు విడుదల చేశామని తెలిపారు. నగరంలో అన్ని జీహెచ్ఎంసీ, ట్రాఫిక్, మున్సిపల్ విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అలానే అధికారుల సెలవులు రద్దు చేసి.. ప్రతి ఒక్కరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# భూములకు ఆధార్



**హైదరాబాద్:** భూధార్ నంబర్ల కేటాయింపుకు ప్రణాళికలు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నూతన నమూనాలుఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం ఈ నెలాఖరులోనే హౌసింగ్ బోర్డు ప్రాజెక్టుల సమస్యల పరిష్కారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం సమీక్ష రాష్ట్ర వ్యాప్తంగా భూములకు భూధార్ నంబర్ల కేటాయింపునకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అలాగే, రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన వారసత్వం, ఇతర మ్యుటేషన్లకు సంబంధించిన దరఖాస్తులను తక్షణమే పరిష్క రించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఉన్నతాధికారులతో కలిసి కమా ండ్ కంట్రోల్ సెంటర్‌లో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల పనితీరును సమీక్షించారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లు సర్వే చేసిన తరువాత, రెగ్యులర్ సర్వేయర్లు వాటిని స్క్రూటినీ చేసేలా చూడాలని ఆయన ఆదేశించారు. కోర్ అర్బన్ ఏరియాలో నిర్మించనున్న 10 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల డిజైన్లను సీఎం పరిశీలించారు. ప్రతి కార్యాలయంలో పార్కింగ్, క్యాంటీన్, ఇతర మౌలిక సదుపాయాలు ఉండేలా, అలాగే ప్రజలకు స్నేహపూర్వకంగా, సౌకర్యవంతంగా ఉండేలా నిర్మించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం ఈ నెలాఖరులోనే. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయిందని అధికారులు తెలిపారు. ఈ నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమాలకు ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. అదేవిధంగా, హైదరాబాద్ నగరంలోని హౌసింగ్ బోర్డుతో జాయింట్ వెంచర్‌గా ఉన్న ప్రాజెక్టుల్లో తలెత్తిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కూడా ముఖ్యమంత్రి సూచించారు.

## అన్ని డిగ్రీ కోర్సుల వన్‌టైం చాన్స్ పరీక్షా తేదీల ఖరారు



**ఉస్మానియా యూనివర్సిటీ :** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని డిగ్రీ కోర్సుల వన్‌టైం పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకామ్, బీఎస్సీ, బీబీఏ తదితర ఇయర్‌వైజ్, సెమిస్టర్‌వైజ్ కోర్సుల వన్‌టైం చాన్స్ బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 9వతేదీ నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

### జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదా

# పునరుద్ధరణ



**జమ్మూ కాశ్మీర్:** జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించటంపై సుప్రీం కోర్టు స్పందించింది. దేశ అత్యున్నత న్యాయస్థానం ఏప్రిల్ నెలలో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిని ప్రస్తావించింది. ఉగ్రదాడిని, దాడి వల్ల ఏర్పడ్డ ప్రాంతీయ భద్రతా సమస్యలను విస్మరించలేమని తేల్చి చెప్పింది. గురువారం జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలన్న పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ నాయకత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదాపై కీలక వ్యాఖ్యలు చేసింది. పహల్గామ్ ఉగ్రదాడిని, దాడి కారణంగా జమ్మూకాశ్మీర్‌లో నెలకొన్న ప్రాంతీయ భద్రతా సమస్యల్ని విస్మరించలేము' అని ధర్మాసనం పేర్కొంది. జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలంటూ దాఖలు అవుతున్న పిటిషన్లను కలిపి ఓ జాబితా చేయాలని విచారణ సందర్భంగా సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణ్ కోర్టును కోరారు. ఓ బెంచ్ ఏర్పాటు చేసి, ఓ కచ్చితమైన సమయాన్నినిర్ణయిస్తే బాగుంటుందని అన్నారు.

## స్వచ్ఛ విద్యాలయ్ పురస్కార్ దరఖాస్తులకు ఆహ్వానం

### - ఎంపికైతే రూ.లక్ష ప్రోత్సాహకం




**న్యూ ఢిల్లీ :** పాఠశాలల్లో ఆహ్లాద, ఆరోగ్య వాతావరణాన్ని సిద్ధం చేయాలనే లక్ష్యంతో కేంద్రం ప్రభుత్వం పాఠశాలకు ప్రత్యేక పురస్కారాలు అందిం చేందుకు ఏర్పాటు చేస్తుంది. స్వచ్ఛ ఏవమ్? హరిత్ విద్యాలయ రేటింగ్ పేరిట ప్రోత్సా హకాలు అందించనుంది. అయితే గతంలో నిర్వహించిన స్వచ్ఛ విద్యాలయ్ పురస్కార్‌కు మార్పులు చేస్తూ ఈ క్రార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ఆరు ప్రధాన కొలమానాల ఆధారంగా రేటింగ్ ఇవ్వనున్నారు. 2025 - 26 సంవత్సరానికి ఆయా ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల నుంచి దరఖాస్తులను స్వీకరి స్తోంది. సెప్టెంబరు 30వ తేదీ వరకు చివరి అవకాశం : కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛ పురస్కారం కోసం ముందుగా ఆన్‌లైన్‌లో సెప్టెంబరు 30లోగా రిజిస్టర్ చేసుకోవాలి. పాఠశాల పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం పెంపునకు తీసుకుంటున్న శ్రద్ధ, తాగునీటి వసతి ఏర్పాట్లు, వాననీటి సంరక్షణకు ఇంకుడు గుంతల నిర్మాణం, మరుగుదొడ్ల వినియోగం, మధ్యాహ్న భోజనంలో చేతులు కడుక్కునే విధానం, చెత్త వ్యర్థాల ఏరివేత పరిస్థితి, మొక్కల పెంపకం, ప్లాస్టిక్ వినియోగం తగ్గించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, సోలార్ ఎనర్జీ వినియోగం ఇలా ఆయా కేటగిరీలకు 60 ప్రశ్నలకు సంబంధిత ఫొటోలను అప్‌లోడ్ చేయాలి.

### రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ఫైర్

# పోరాడితే అరెస్టులా



**హైదరాబాద్, ఆగస్టు 14:** ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ.. ప్రజల పక్షాన పోరాడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులపై కర్కశంగా విరుచుకుపడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వ పతనం దగ్గరలోనే ఉందని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జోస్యం చెప్పారు. గురువారం హైదరాబాద్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. పోడు భూముల పట్టాల కోసం ఉద్యమిస్తున్న కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని దిందా రైతన్నలకు మద్దతుగా నిలిచిన బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ సహా ఇతర నేతలను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఈ సందర్భంగా ఆయన తీవ్రంగా ఖండించారు. రైతుల చేతులకు సంకెళ్లు వేసి.. వారి పక్షాన పోరాడుతున్న వారిని అక్రమంగా నిర్బంధించడం రేవంత్ ప్రభుత్వ గుండాగిరికి నిదర్శనమని కేటీఆర్ అభివర్ణించారు. పోడు రైతులను వేధించడం ఆపి.. వారికి వెంటనే పట్టాలు ఇవ్వాలంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ డిమాండ్ చేశారు. కుట్రపూరిత అరెస్టులను మానుకుని కౌటాల పోలీసుల అదుపులో ఉన్న ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్‌తో సహా బీఆర్ఎస్ పార్టీ నేతలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

### స్వాతంత్ర్య దినోత్సవ

# వేడుకల్లో మార్పులు



**జమ్మూకశ్మీర్:** జమ్మూకశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లా గురువారం (ఆగస్టు 14) ఘోర విషాదానికి వేదికైంది. ఛాసోటీ గ్రామంలో సంభవించిన క్లౌడ్ బరస్ట్ కారణంగా ఆకస్మిక వరదలు, కొండ చరియలు విరిగిపడటంతో భారీ ప్రాణనష్టం జరిగింది. ఇప్పటివరకు 40 మంది మృతదే హాలు వెలికితీయగా, 200 మందికి పైగా గల్లంతైనట్లు అంచనా. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఈ ఘటన నేపథ్యంలో జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మార్పులు చేశారు. శుక్రవారం జరగాల్సిన 'ఎట్ హోమ్' టీ పార్టీ, ఉదయం జరగాల్సిన సాంస్కృతిక కార్యక్రమాలు రద్దు చేస్తూ, మార్చ్‌పాస్ట్ వంటి అధికారిక కార్యక్రమాలు మాత్రమే నిర్వహించాలని నిర్ణయించారు. శ్రీనగర్ బక్షి స్టేడియంలో జరిగే మార్చ్‌పాస్ట్‌లో ఆయన గౌరవ వందనం స్వీకరించనున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితులకు తక్షణ సహాయం అందించాలంటూ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం మచైల్ మాతా యాత్రను తాత్కాలికంగా నిలిపివేసినట్లు అధికారులు ప్రకటించారు. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి.

## పాక్ నేతలు నోరు అదుపులో ఉంచుకోవాలి

### అణు బెదిరింపులపై భారత్ స్ట్రాంగ్ కౌంటర్



**న్యూ ఢిల్లీ :** పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ కారణంగా భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్ర రూపం దాల్చాయి. రెండు దేశాల్లోనూ ఉద్రిక్తతలు ఇప్పుడే చల్లబడుతున్న నేపథ్యంలో పాక్ నేతలు కవ్వింపు చర్యలకు దిగుతున్నారు అణుదాడికి దిగుతామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్, పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్, మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో సహా పలువురు నేతలు భారత్‌ను రెచ్చ గొట్టే తరహాలో ప్రకటనలు చేస్తున్నారు. ఇటీవలి అమెరికాలో పర్యటనలో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ . భారత్‌పై అణు బెదిరింపులకు దిగారు. తమ అస్థిత్వానికి భారత్ ముప్పు తీసు కువచ్చే పరిస్థితి ఎదురైతే ప్రపంచంలో సగభా గాన్ని నాశనం చేస్తామంటూ బెదిరించారు. ఈ వ్యాఖ్యలకు భారత్ దీటుగానే కౌంటర్ ఇచ్చింది. తాజాగా కేంద్ర విదేశాంగ శాఖ కూడా తీవ్రంగా స్పందించింది. పాకిస్థాన్ ఎలాంటి దుస్సాహసాలకు పాల్పడినా, బాధాకరమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తీవ్ర హెచ్చరికలు చేసింది. పాక్ నేతలు తమ నోటిని అదుపులో ఉంచుకోవాలని, లేకపోతే పరిస్థితు లు తీవ్రంగా ఉంటాయని కేంద్ర విదేశా ంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ హెచ్చరించారు. 'యుద్ధాన్ని ప్రేరేపించేలా, చాలా నిర్లక్ష్యంగా పాకిస్థాన్ నేతలు మాట్లాడుతు ఒడడాన్ని మనం చూస్తున్నాం. వారి వైఫల్యా లను కప్పిపుచ్చుకోవడానికి యాంటీ-ఇండియా తీసుకుంటున్నార'ని రణ్‌ధీర్ జైస్వాల్ అన్నారు.

# భారీ వర్షాలు

## వణుకుతున్న భాగ్యనగరం

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వర్షాల కురుస్తున్న నేపథ్యంలో భాగ్యనగరం భయంతో వణుకుతోంది. వర్షాల ధాటికి హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. జనజీవనం స్తంభించిపోయింది. అధికారులు సహాయక చర్యలు చేపడుతున్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ.. సమస్యలకు పరిష్కారం చూపుతున్నారు. ఈ మేరకు అధికాఈ నేపథ్యంలో హిమాయత్ సాగర్ 10 గేట్లను అధికారులు తెరిచారు. దీంతో కుల్సుంపురా ప్రాంతంలోని మూసీ నది రోడ్డును వరదనీరు ముంచెత్తింది. వెంటనే అధికారులు రోడ్డును మూసివేసి వాహనాలను దారి మళ్లించారు. అయితే గేట్లు ఓపెన్ చేయడంతో నీటితోపాటు పురుగులు, పాములు సైతం రోడ్లపైకి కొట్టుకువస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే, తాజాగా మూసీ పరివాహక ప్రాంతాల్లో రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు అధికారులు.

# స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తూప్రాన్ గీతా విద్యార్థుల ముందస్తు ప్రదర్శన

**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మూడు రంగుల జండా.**ఇది ముచ్చటైన జండా.గగనాన ఈ జండా .ఎగిరెను గుండెల నిండా.తూప్రాన్ గీతా స్కూల్ విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది.సుమారు 300 మంది విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో త్రివర్ణ పతకం ఆకృతిలో కూర్చుని స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటారు. జండాకు ఇరువైపుల జాతీయ పుష్పమైన “కమలం” ఆకారంలో కూర్చుని అలరించారు. “ “స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ దేభక్తిని చాటుకున్నారు. చిన్నారుల ప్రదర్శనను పాఠశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు ప్రశంసించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ పి.ఉష , డైరెక్టర్లు బి.రాఘవేందర్ గౌడ్, నారాయణ గుప్త , ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్ ,ఇంచార్జి ప్రిన్సిపాల్ రాజేశ్వర్, ఉపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.







# తారా కళాశాలలో హర్ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం

**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**
సంగారెడ్డి జిల్లా సదాశివపేటకేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ మరియు తెలంగాణ ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టర్ ఆదేశాల మేరకు తారా కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రమేష్ తెలిపినారు.నేటి యువత మరియు ప్రజలలో దేశభక్తిని పెంపొందించడమే కాకుండా స్వాతంత్ర పోరాటంలో అశువులు బాసిన అమరవీరులను స్మరించుకుంటూ కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాల శాఖ భారతీయ జెండా విశేషాలు మరియు భారత స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న అమరవీరుల జీవిత చరిత్రలను నేటి యువతకు అందించాలనే ఉద్దేశ్యంతో హర్గర్థిరంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా తారా కళాశాలలో ఎన్ఎస్-ఎస్ విభాగాల ఆధ్వర్యంలో విద్యార్థులలో జాతీయ సమైక్యతను పెంపొందించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపినారు ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు



భారతీయ స్వాతంత్ర సమర విశేషాలను జాతీయ జెండాకు సంబంధించిన అంశాలను వివరంగా తెలియజేయడం జరిగిందని ప్రతి ఒక్కరూ జాతీయ సమైక్యతకు కృషిచేసి భారతదేశాన్ని ఉన్నత స్థాయిలో ఉంచాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ జగదీశ్వర్, అధ్యాపక బృందం ఎన్ఎస్ఎస్



వాలంటీర్లు మరియు ఎన్సీసీ క్యాటట్లు పాల్గొన్నారు.

# రాక్ సాండ్ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉచితంగా ఇంటింటి కీ మొక్కల పంపిణీ కార్యక్రమం

**జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్:**గడ్డపోతారా మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామంలో స్థానిక రాక్ సాండ్ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వారు ఉచితంగా 400 (మామిడి, పనస) మొక్కలని గడ్డపోతారం మున్సిపాలిటీ కమిషనర్ వెంకటరమణ చేతుల మీదుగా మాదారం గ్రామ ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ మానవ జీవితంలో ఆక్సిజన్ చాలా ముఖ్యమైనది కావున చెట్లను పెంచడం ద్వారా మానవులకు చాలా రకాలుగా మానవ మొనగడకు తోడ్పడతాయి కాబట్టి అందరూ మొక్కలు నాటి వృక్షాలను రక్షిస్తూ మంచి ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు అదేవిధంగా రాక్సండ్ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వారు ఉచితంగా మొక్కలు పంచడం గొప్ప విషయమని



అభినందించారు. ఈ కార్యక్రమంలో గడ్డపోతారం మున్సిపాలిటీ కమిషనర్ వెంకటరమణ మరియు శానిటైజేషన్ అధికారి నవీన్ కుమార్ గారు, రాక్సండ్ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి సుబ్బారావు గారు, మాజీ సర్పంచ్ సరిత సురేందర్ గౌడ్, కే రాజు గౌడ్ (కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు), ఎస్ విజయ్ గౌడ్ (విద్యార్థి జేఏసీ నియోజకవర్గ అధ్యక్షులు), జి గణేష్ (గ్రామ అధ్యక్షులు టీఆర్ఎస్), డీలర్ మల్లేష్, ఎల్లయ్య, టి రాజు సింగ్, బల్వీర్ సింగ్, గడ్డమీద గణేష్, అశోక్, ఆంజనేయులు, శేఖర్, సంతోష్, నర్సింగరావు, నరసింహ గౌడ్, రాజు పాల్గొన్నారు.

# ఆలస్యం అయితే ఆస్తి పన్ను పై వడ్డీ వేస్తాం అక్రమ సేడ్డు నిర్మాణం పై మౌనం వహిస్తాం

## - నాగారం మున్సిపాలిటీ

**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలో ఆర్ఎల్ నాగర్, భారత్ నాగర్ 1వ రోడ్డు వెనకాల యూనిక్ 9, యూనిఫార్మ్ వారు బారీ స్థాయిలో సేడ్డు నిర్మాణం చేస్తూ నాగారం మున్సిపాలిటీ ఆదాయానికి బారీ స్థాయిలో గండి కొడుతున్నా నాగారం మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోక పోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. చుట్టుపక్కల నివాసాల ప్రాంతం లో ఏకంగా పరిశ్రమ నడుస్తుంది. ఆ సంస్థ ఈ సెడ్డు నిర్మాణం చేస్తూన్నా నాగారం మున్సిపాలిటీ అధికారులు చోద్యం




చూస్తున్నారని ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సామాన్య, మధ్య తరగతి ప్రజల వెన్ను విరిచి మరీ ఆస్తి పన్నులు వసూలు చేస్తున్నా నాగారం మున్సిపాలిటీ అధికారులు ఇలాంటి అక్రమ నిర్మాణాలు పట్టించుకోక పోవడం శోచనీయం. ఇంటి పన్నులు చెల్లించడం లో ఆలస్యం అయితే వడ్డీ రేట్లు ప్రజల పై మోపినా మున్సిపల్ అధికారులు ఇలాంటి బడా సంస్థలపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం ఏమిటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైన ఈ సేడ్డు నిర్మాణం పై పరిశీలన చేసి చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ప్రజలు కోరుకొంటున్నారు.

# దేశ విభజన గాయాల స్మారక దినం: ఘన నివాళి

## - నాగారం రాంపల్లి చౌరస్తాలో బీజేపీ నేతృత్వంలో అఖండ భారత్ సంకల్ప కార్యక్రమం

**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ 2021లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆగస్టు 14 న “దేశ విభజన గాయాల స్మారక దినం”గా ప్రకటించారు. ఈ సందర్భంగా, 1947లో భారత ఉపఖండ విభజనలో ఏర్పడిన హింస, సామూహిక వలసలు, మానవ నష్టాలను గుర్తు చేసుకుని, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాగారం మున్సిపాలిటీలో ప్రత్యేక కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు, జిల్లా రూరల్ అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో, కన్వీనర్ గాలి సంపత్ యాదవ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. దేశ ఏకతా, చారిత్రక వారసత్వంపై అవగాహన పెంపొందించడం ప్రధాన లక్ష్యం.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి, మరియు కొమ్మిడి శోభాదామోదరరెడ్డి, నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ చంద్రా రెడ్డి మాట్లాడుతూ.. 1947లో దేశ విభజన సమయంలో ప్రాణాలు అర్పించినవారికి నివాళులు అర్పించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.కన్వీనర్ గాలి సంపత్ యాదవ్ మాట్లాడుతూ, “చరిత్ర గుండెల్లో మరుపురాని మారణహోమం, మతం నీడలో విడిపోయిన



సౌభ్రాతృత్వం, లక్షల మంది ప్రాణాలను హరించిన దుర్దినం%ా% అఖండ భారత్ ముక్కలైన చీకటి దినం, భారతమాత హృదయాంతరాల్లో శాశ్వత గాయం” అని తెలిపారు.వీటితో పాటు, విభజన వల్ల ఏర్పడిన బాధలను గుర్తుచేసి సమాజంలో శాంతి, ఏకతా, సామరస్యాన్ని ప్రోత్సహించడం, కొత్త తరాలకు చరిత్ర తెలుసుకోవడం ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, మ్యూజియమ్‌లు, ప్రభుత్వ కార్యాలయాల్లో చిత్ర ప్రదర్శనలు, డాక్యుమెంటరీలు, జ్ఞాపక ప్రార్థనలు నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు గొంగల్ల మహేష్, జిల్లా నాయకులు హైమా రెడ్డి, బోడ శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ బుద్ధవరం లక్ష్మి వేణుగోపాల్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేంద్ర యాదవ్, నాగారం మున్సిపల్ అధ్యక్షులు కొండబోయిన నాగరాజు యాదవ్, దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షుడు తోట నరేష్ పటేల్,మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్చురాలు జెల్లీ శైలజ హరినాథ్, ఘట్కేసర్ మండల అధ్యక్షులు బసవరాజ్ గౌడ్,మాజీ అధ్యక్షులు ప్రవీణ్ రావు, ఫిర్జాదిగూడ బిజెపి అధ్యక్షులు రాంపల్లి యాదగిరి గౌడ్,మాజీ అధ్యక్షులు అనిల్, రాగం అర్జున్, ఇలసాని నాగరాజు యాదవ్, మహేందర్,వెంకట్ చారి, పోతం శెట్టి వెంకటేష్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

# ఈరోజు మేడ్చల్ డిపో నుండి అరుణాచల గిరి ప్రదక్షిణ ప్రత్యేకంగా బస్సు బయలు దేరడం జరిగింది




**మేడ్చల్ వాస్తవ తెలంగాణ** మేడ్చల్ డిపో నుండి అరుణాచల గిరి ప్రదక్షిణ మేడ్చల్ డిపో నుండి ప్రత్యేకంగా బస్సు బయలు దేరడం అయింది.. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా డిఏం సుధాకర్ గారు అసిస్టెంట్ మేనేజర్ రామారావు గారు అసిస్టెంట్ ఇంజినీర్ స్నేహలత గారు వెల్ఫేర్ మెంబెర్ భూంరెడ్డి గారు డిపో సోషల్ మీడియా ఇంచార్జి ఆనంద్ గారు పాల్గొన్నారు

# మాదారం కొడకంచి గ్రామాల్లో ఫైలేరియా సర్వే పరిశీలన



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** జాతీయ ఫైలేరియా మరియు నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం పరిశీలించుటకు లక్ష్మణ్ సెంట్రల్ ఫైలేరియా కన్సల్టెంట్ మరియు పురుషోత్తం సి.హెచ్ ఓ హత్నూర నేడు జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం మరియు కొడకంచి గ్రామములలో జరుగుతున్న ఇంటింటి ఫైలేరియా సర్వే ను పరిశీలించారు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జిన్నారం సందర్శించారు. ఫైలేరియా కార్యక్రమము సంతృప్తిగా జరుగుతున్నట్టు తెలియజేశారు డాక్టర్ కోమల్‌బాలరాజ్ గౌడ్‌సి హెచ్ ఓ శివతేజ ఎచివో మంజుల ఆశ నాగమణి ఆశ పాల్గొన్నారు

# బీజేపీ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

**పటాన్ చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్** పటాన్ చెరు పట్టణంలో గురువారం బీజేపీ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ జరిగింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండాలను చేతబట్టుకొని పురవీధుల గుండా ర్యాలీగా సాగారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షురాలు అంజిరెడ్డి, పలువురు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# గుంతల మయంగా మారిన అన్నారం రోడ్డు

**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం నుంచి జంగంపేట వెళ్లే రహదారి వర్షాల కారణంగా గుంతలు, బురదతో అధ్వాన్నంగా మారింది. తారు రోడ్డుపై కంకర తేలి, వాహనదారులు, ముఖ్యంగా బైకర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



# గుమ్మడిదల మండల కేంద్రం లో హర్ ఘర్ తిరంగా ర్యాలీలో బీజేపీ నాయకులు



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీలో బీజేపీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ జరిగింది. మండల అధ్యక్షుడు ఐలేష్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలకు జాతీయ జెండాలు పంపిణీ చేశారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసి దేశభక్తిని చాటాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా ప్రజలలో దేశభక్తిని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ ర్యాలీని నిర్వహించారు ఈ కార్యక్రమం లో విశ్రాంత వైమానిక దళ ఉద్యోగి శ్రీరాముల రత్నయ్య,మాజీ సైనిక ఉద్యోగులు, భగవాన్ మండల ప్రధాన కార్యదర్శి రాజు, ఉపాధ్యక్షులు సంజీవ, మండల పద అధికారుల కోఆర్డినేటర్ వీరారెడ్డి, ముత్యాల గౌడ్, సత్యనారాయణ,గంగాగౌడ్ మహిళా కార్యకర్తలు,వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, మహిళాకార్యకర్తలు,అనిత,సబితనాయక్,రీనా,చిన్నారులు,పార్టీకార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమికి హరీష్ రావుకు ఆహ్వానం

**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**
పటాన్చెరు డివిజన్ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పటాన్ చెరు పట్టణంలో జరగనున్న శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావును గురువారం ఆహ్వానించారు. ఈ ఆహ్వాన కార్యక్రమంలో పటాన్ చెరు మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్, బీఆర్ఎస్ పటాన్ చెరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఆదర్శ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ పటాన్ చెరు పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించబడనున్నాయి.



# భారీ వర్షానికి నష్టపోయిన ధర్మవరం చేనేతల్ని ఆదుకోండి జిల్లా కలెక్టర్ కు ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి

**అనంతపురం :**మద్దిలేరు వాగుపై హై లెవెల్ వంతెన నిర్మాణం చేపట్టాలని కోరిన శ్రీరామ్ సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ ధర్మవరం ప్రాంతంలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నష్టపోయిన చేనేతలను ఆదుకోవాలని.. జిల్లా కలెక్టర్ కు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ సమస్యల మీద పుట్టపర్తిలోని కలెక్టరేట్ లో కలెక్టర్ టి.ఎస్.చేతన్ ను ఆయన కలిశారు. ముఖ్యంగా వర్షాల వలన జరుగుతున్న నష్టం గురించి కలెక్టర్ కు వివరించారు. ధర్మవరం పట్టణంలో గత 7 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ధర్మవరంలోని పలు కాలనీలలోకి నీరు చేరిందన్నారు. ముఖ్యంగా చేనేత కుటుంబాల ఇళ్లలోకి నీరు వచ్చి..మగ్గాల్లోకి వర్షపునీరు చేరి చీరల తయారీకి వాడే వార్పు, సప్పూరి, జరీ పూర్తిగా దెబ్బతింద న్నారు. ఇందులో ఏ ఒక్కటి కూడా ఉపయోగించుకోలేని పరిస్థితి వచ్చిందన్నారు. ఇందిరమ్మ కాలనీ, సత్యసాయి నగర్ లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉందన్నారు. చీర తయారీకి వినియోగించే ముడిసరుకులతో పాటు నిత్యావసర సరుకులు కూడా పూర్తిగా నీట మునిగి.కనీసం వండుకోవడానికి కూడా ఇబ్బంది పడుతున్నారని కలెక్టర్ చేతన్ గారి దృష్టికి శ్రీరామ్ తెలియజేశారు చేనేత కుటుంబాలు దీనస్థితి పరిస్థితి గుర్తించి.ప్రభుత్వం నుంచి వర్షాకాల భృతితో పాటు నిత్యావసర సరుకులు అందించాలని విజ్ఞప్తి చేశారు. చేనేతలు





నష్టపోయిన ఫోటోలు కూడా కలెక్టర్ కు అందజేశారు. మరోవైపు ముదిగుబ్బ, తలుపుల మండలాల పరిధి లోని మద్దిలేరు వంతెన ఐదేళ్ల క్రితం పూర్తిగా దెబ్బతిన్నప్పటికి శాశ్వత వంతెన నిర్మాణం చేపట్టలేదన్నారు. ఈ వంతెనపై ప్రతి నిత్యం వేలాది మంది భయభయంగా ప్రయాణిస్తున్నారన్నారు. నల్లమాడ నుంచి పులివెందుల, తలుపుల వైపు, అలాగే కదిరి నుంచి మల్లేపల్లి ఆర్టీసీ బస్సు సర్వీస్ ఈ మార్గంలోనే నడుస్తున్నాయని వివరించారు. లో లెవెల్ వంతెన కావడంతో వర్షాకాలంలో మద్దిలేరు వాగు ప్రవహిస్తే రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయన్నారు. వర్షం కారణంగా ముదిగుబ్బ తలుపుల మండలాల 25 గ్రామాల ప్రజలు మరో 10 కిలోమీటర్లు చుట్టేసుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. 2021లో నివార్ తుఫాన్ సమయంలో అధిక వర్షాలతో వంతెన పూర్తిగా కొట్టుకుపోయిందన్నారు. ఇప్పటివరకు తాత్కాలికంగా మట్టి, రాళ్లు, సిమెంట్ పైపులతో మరమ్మతులు చేసినా, ప్రతిసారి వరదలతో మళ్లీ మళ్లీ దెబ్బతింటూనే ఉందని కలెక్టర్ కు వివరించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మద్దిలేరు వాగు మళ్లీ ప్రవహిస్తే వంతెన కొట్టుకుపోయే ప్రమాదం ఉందని.అందుకే ఆ వంతెనను తాత్కాలికంగా మట్టి, రాళ్ల తో మరమత్తులు చేయాలన్నారు. వర్షాలు తగ్గిన తర్వాత శాశ్వత పరిష్కారానికి నిధులు మంజూరు చేసి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. శ్రీరామ్ చెప్పిన అంశాల మీద కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. వెంటనే సంబంధిత అధికారుల ద్వారా నివేదికలు తెప్పించుకుంటానన్నారు. చేనేతలకు పరిహారం వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు

# రైతులకు ఉపయోగపడే విధంగా సొసైటీలు పనిచేయాలని చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ అన్నారు

**ఏలూరు జిల్లా :**ఈ మేరకు లింగపాలెం మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ మోరంపూడి మల్లికార్జునరావు. కే గోకవరం వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ మందలపు లక్ష్మణ ప్రసాద్.ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల లోని రైతులు సొసైటీలు అందించే సేవలను ఉపయోగించు కోవాలని ఎమ్మెల్యే అన్నారు. రైతే రాజుగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి రైతులు సహకరించాలని కోరారు. అన్నదాత సుఖీభవలో ఏడాదికి 20 వేల రూపాయలు అందిస్తున్న ప్రభు త్వం కూటమి ప్రభుత్వం అని పేర్కొన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా మహిళలకు అందిస్తుందని, విద్యార్థుల తల్లుల ఖాతాలలోకి 15 వేల రూపాయలు జమ చేసిందని, మహిళా శక్తి పేరిట నేటి నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని అన్నారు. ప్రభుత్వం చేసే ప్రతి అభివృద్ధి పేదల కోసమేనని అన్నారు. పి ఫోర్ కార్యక్రమంలో నిరుపేదలను ఆదుకోవడం, వారికి ఆర్థిక శక్తినిచ్చి భరోసా కల్పించినందుకు ప్రజలు ఆనందంగా ఉన్నారని ఎమ్మెల్యే తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరి పాలన





ప్రజారంజకంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. కార్యక్ర మంలో



సొసైటీ సభ్యులు వలసపల్లి భాస్కరరావు, కాసగాని వెంకటేశ్వరరావు, నాయకులు నందిగం బాబి, మోరంపూడి రంగారావు, శాఖమూడి శ్రీను, తాతిన రాధాకృష్ణ, బొంతు శ్రీను, బొంతు రాంబాబు, మోరంపూడి రాంబాబు, చెన్ను శ్రీనివాసు యాదవ్, మేడూరి జయరాజు, పంతం ప్రసాదు, శ్రీకాకొల్లు నాగేశ్వరరావు, కే గోకవరం లో మాజీ శాసనసభ్యులు ఘంటా మురళి రామకృష్ణ.కూటమి నాయకులు చాగంటి శ్రీమన్నారాయణ సర్పంచ్ శ్రీనివాస్. కూటమి నాయకులు పాల్గొన్నారు

# చెస్ మరియు యోగా పోటీలలో జోనల్ లెవెల్ కు ఎంపికైన కపిల్ బాల కుటీర్ విద్యార్థులు

**కరీంనగర్ :** ఈ నెల 5 ,6, 7 తేదీలలోబైంసాలో జరిగిన ప్రాంత స్థాయి స్టేట్ లెవెల్ క్రీడా పోటీలలో కరీంనగర్ కు చెందిన కపిల్ బాల కుటీర్ సంక్షేమ చారిటబుల్ ట్రస్ట్ విద్యార్థులు అద్భుత ప్రతిభ ఘనపరిచి చెస్ మరియు యోగా జూనియర్ సీనియర్ విభాగంలో విజయం సాధించి జోనల్ లెవెల్ దక్షిణ మధ్య క్షేత్రస్థాయి పోటీలకు ఎంపికైనారు. ఎంపికైన ఎంపికైన క్రీడాకారులు చెస్ అండర్ 14 విభాగంలో బుర్ర అమృత, పాములపర్తి అని శ్రీ, యోగా అండర్ 17 బాదిరెడ్డి స్మైలీ శ్రీ, వెల్దండి బాల త్రిపుర సుందరి, అమ్ముల వనజ, అడిపల్లి రిషిత అండర్ 14 యోగ విభాగంలో జీల వేదాక్షరి, కానవేణి శివాని, హర్షిత, ప్రియదర్శిని, ఎంపికైనారు. సంక్షేమ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కపిల్ బాలకోటి విద్యార్థులు శ్రీ సరస్వతి శిశు మందిర్ లో చదువుకుంటూ చదువుతోపాటు క్రమశిక్షణ క్రీడాస్ఫూర్తితో విజయాన్ని సాధించడం పట్ల క్రీడాకారులను గురువారం జిల్లా కలెక్టర్ పమిల సత్పతి



అభినందించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ టీఎన్జీవో డిస్టిక్ ప్రెసిడెంట్ దారం శ్రీనివాస్ రెడ్డి టీఎన్జీవో సెక్రటరీ సంఘం లక్ష్మణరావు జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య అకాడమీ డైరెక్టర్ సీనియర్ కోచ్ అనుప్ కుమార్ సంక్షేమ చారిటబుల్ ట్రస్టీ



బల్మూరి కరుణాకర్ రావు చెప్పే అప్పిడి రాజిరెడ్డి పాఠశాల ప్రధాన ఆచార్యులు రాజమౌళి సృజన్ కుమార్ శ్రీనివాస్ ప్రభు చంద్ర నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణ కాలనీలో మహనీయుల విగ్రహాల శుద్ధి , తిరంగా ర్యాలీ...

**ఆపరేషన్ సింధూర్ విజయానికి ప్రతీకగా పంద్రాగస్టు వేడుకలు..**
**ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయండి...**
**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర**

**కరీంనగర్ :** తిరంగా అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా తిమ్మాపూర్ మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో గురువారం రోజున రామకృష్ణ కాలనీలోని మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ విగ్రహల శు ద్ధి కార్యక్రమాన్ని చేపట్టి, ఆ మహనీయులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం తిరంగా ర్యాలీ చేపట్టారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులుమాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ విజయానికి ప్రతీకగా పంద్రాగస్టు వేడుకలు నిర్వహించుకొని , ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. పార్టీ సూచన మేరకు ప్రజల తో కలిసి తిరంగా కార్యక్రమాలు నిర్వహించాలని, దేశభక్తి పూరిత కార్యక్రమాలు చేపట్టేలా ప్రోగ్రాములు నిర్వహిస్తూ , దేశ సమైక్యత సమగ్రత కోసం ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. ముఖ్యంగా ఆపరేషన్ సింధూర్ విజయం దేశానికి గర్వకారణం గా నిలిచిందన్నారు. యావత్ ప్రపంచమే సింధూర్ ఆపరేషన్ , భారత్ ధైర్య సాహసాలు , శక్తి సామర్థ్యాలను చూసి నివ్వరపో యిందన్నారు. సింధూర్ తో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపో తుందన్నారు. అందుకే ఆపరేషన్ సింధూర్ పంద్రాగస్టు వేడుకలను మరింత ఘనంగా నిర్వహించేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని, ఆగస్టు 15న ఆ దిశగా కార్యక్రమాలను చేపడుతుందని ఆయన ఈ సందర్భంగా వివరించారు. పార్టీ




ఆధ్వర్యంలో తిరంగా ప్రోగ్రాములు చేపట్టాలని సూచించిన నేపథ్యంలో ఆగస్టు 15 న నిర్వహించే కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం పెద్ద సంఖ్యలో ఉండేలా చూడాలన్నారు. ముఖ్యంగా పార్టీ కార్యకర్తలు అందరి ఇంటిపై, కార్యాలయాల భవనాలపై త్రివర్ణ పతాకం ఎగరవేయాలని, సాధ్యమైనంతవరకు పిల్లల చేత జెండాలు ఎగర వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు మైపాల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి ఎడ్ల జోగిరెడ్డి బీజేవైఎం జిల్లా ఈసీ మెంబర్ బండి సాగర్, మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులు వేల్పుల ఓదెలు కిషన్ మోర్చా జనరల్ సెక్రెటరీ బుర్ర శ్రీనివాస్ చింతం లక్ష్మణ్ కామెర వెంకటేష్ భూత్ అధ్యక్షుడు కోతి రాజు పల్లె శ్రీనివాస్ రెడ్డి బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.. ప్రోగ్రాం అనంతరం మండల బిజెపి ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో పర్లపల్లి గ్రామంలో







జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల తిరంగా ర్యాలీ ప్రోగ్రాం జరిగింది. ఇంటిపై, వాణిజ్య సముదాయ భవనంపై జాతీయ జెండా ఎగరవేసిన బొంతల కళ్యాణ్ చంద్ర హర్ ఘర్ తిరంగా అభియాన్ ప్రోగ్రాం లో భాగంగా గురువారం రోజున అలుగునూరులోని శ్రీ వెంకటేశ్వర కాలనీ గల నివాస గృహంపై, రామకృష్ణ కాలనీ , సుభాష్ నగర్ లో గల వాణిజ్య సముదాయ భవనంపై బొంతల కళ్యాణ్ చంద్ర జాతీయ జెండా ఎగరవేశారు.

# జయహో జవానా - జయహో భారతి



ఏమిచ్చి తీర్చుకోమయ్య మీ ఋణం ఏమిచ్చిన తీర్చుకోలేనిదే మీ జ్ఞాపకం స్వాతంత్ర భారతవనికి ముద్దు బిడ్డ భరతుడవై మా బాగుకోరు ఓ యువత నువ్వు గౌరవం ఇవ్వక పోయిన పుట్టిన దేశం కోసం ప్రాణర్పణ చేసే మహా యోధ్యుడు ఈ సైనికుడు దేశాని కోసం బాంబుల మధ్య బుల్లెట్ల మధ్య పోరాటం చేస్తూ మన భారతావని గౌరవం కాపాడే వాడు ఒక్క సైనికుడే కొన్ని కోట్ల కుటుంబాల కోసం తాను ఒక్కడై బార్డర్ లో ఒంటరి పోరాటి అయినా సరే ప్రతి మూడు వందల అరబై ఐదు రోజు లు దేశ భక్తి గీతాన్ని పాడుకొనే ఏకైక వీరుడు ధీరుడు శూరుడు మన రక్షక బటుడు ఈ జవానే కదరా తాను సంపాదించు కోవాలి అంటే ఎక్కడైనా వుంటూ ఏ పని చేసుకుని ఐన బ్రతకవచ్చు కానీ తల్లితండ్రులు భార్య పిల్లలను బందు మిత్రులను వదిలి ఎక్కడో బార్డర్ లో తన ప్రాణాలు పోతాయి అని తెలిసిన లెక్కచేయక ప్రజలను కాపాడుటకై కృషి చేసే సైనికా అందుకోనుమ అంజలి ఇదియే మీకు మేము అర్పించే నివాళి జయహో జయహో సైనిక జయ వీర మాత ముద్దు బిడ్డ కదలి రా ఇక అందుకోనుము జ్యోతలు మా సంతోష అభిలాషల ఆనందపు బాష్పలతో మీకు పలుకుతున్నాం ఇవే మీకు మా జేజేలు యాభైరెండు సెకండ్ ల జాతీయ గీతం ప్రతి రోజు పాడు కుంటూ మరుక్షణం లో ఏమి జరుగుతుందో తెలియకుండా నే కోట్ల జనాలను కాపాడే సైనకుడా ఏమిచ్చి నీ ఋణం తీర్చుకోమయ్య ఒకమనిషి ప్రాణం పోయినప్పుడు పట్టు వస్త్రం కప్పిన రానిఆ మరణించిన వ్యక్తి ఆత్మ సంతోష పడుతుందో లేదో కానీదేశం కోసం పోరాడి అమరుడైన ఒక్క జవాన్ మరణిస్తే తన పై కప్పే జండాను చూసిన తన ఆత్మ మళ్ళీ జన్మంటూ ఉంటే నేను జవాన్ గానే పుట్టాలి సంతోషం తో సాగి పోయే వారే రా మన జవాన్ లు అంత గొప్ప వీరుడు ఐనా జవాను పై కప్పే జండా ని చుసిన చాలదా మన జన్మకి ధన్యత ఇంత గొప్ప సైనికుడికి ఏమి ఇచ్చి తీర్చుకోమయ్య నీ ఋణం ఏమి ఇచ్చినా తీరనిది నీ ఋణం అందుకే అందుకో వయ్య జయ మంగళ హరతులు అందుకో మా జయహో జయహో జేజేలు సంప్రదాయంలకు పుట్టినిల్లు సర్దుబాటుకు మెట్టినిల్లు అందరిలో అణువణువూ నిండి వున్నా అమ్మ లాలింపు సోదర పలకరింపు నినాదమై వస్తే బాధ్యత కలిగిన భిన్నత్వం లో ఎక్కత్వమైన నాన్న బెదిరింపు నాది అని దౌర్జన్యం చెస్తే కమ్మం గా కాటికి సాగానంపు సామ్రాజ్య చైతన్య వంత మైన నా భరత ఖ్యాతి ని పొగడజాల ఎన్ని కోట్ల నోళ్ళ కైనా చాలదాగునా అంత కిర్తి ప్రతిష్టలు కలిగిన నా భరత జాతి హౌన్నత్యం పలుకుట కైనా ఇతర దేశాలు సమవుజ్జి ఐ సరితూగునా పసుపు కుంకుమ గాజులు పువ్వులు పండ్లు తాంబులాది చీర సారెలతో స్త్రీజాతిని గౌరవించడం అన్నదమ్ముల అక్కాచెల్లెళ్ళ వలే ఏకత్వం గా కలిసి ఒకే మాటగా నిలిచి ఉండటం దేశ సేవకై జవానుగా మారి తిండి నిద్ర అన్ని తన ప్రాణం సైతం భరత మాతకు అరిపించే సైనికులను అన్ని రంగాలలో మగవారితో పాటు ఆడవారు సమానమే అన్న శివుడు పార్వతికి ఇచ్చిన అర్ధభాగమైన అర్ధ నారీ స్వరరూపం అదే ఈ రోజుకు ఆడవారికి అన్నిటిలో సమానత్వం ప్రేమ ను పంచడం లో రాధా కృష్ణుల ను భార్యను కు విష్ణువు హృదయ స్థానం తాను ఏది పలికిన నా భార్య నేను ఒక్కటేమాట అని సాటి చెప్పగా బ్రహ్మ నాలుక పై సరస్వతి ఇలా ఎన్నో ఎన్నెన్నో అద్భుతం లను కలిగిన నా భారత దేశం ప్రఖ్యత విఖ్యత గాంచిన నా మాతృ భూమికి మంగళ మనరమ్మ జయ శుభ మంగళ మన రమ్మ జయహో జయహో జయ భారతి జయ ము జయము జయ భారతికట్టు బొట్టు కు ప్రతీక కలకాలపు కలయిక కనువిందు చేసే కదలిక కలల ప్రపంచంలో విహరించే వారి కనుల ముందు కనిపించే సౌందర్య రాసి మా మాగాణి రైతు చేతి అంబృత వాణి పచ్చని పొలాల పొలిమేరలలో నా మాతృ తల్లి అందం పొగడ సాధ్యమా ఎవరికన్నా ఏ దేశ వీరులైన ఏ దేశ పౌరుడైన నా భారత జాతి కిర్తి నా భారత ఖ్యాతి నా భారత సంస్కృతి సంప్రదాయం లకు సరి తూగునా దిగ దుదుపే నా భారతి తల్లి అశీసులతో ఈ నేల పులకించిపోయి నే ఆహా అంతటి కమనీయము ఎందు వెదకిన దొరక జాలదే దేశ దేశాల కండ కండాలుగా విభజించిన నా భారత పౌరులు ఎక్కమౌదురే శత్రు శేషాన్ని సంహారించ నారసింహ అవతారం దాల్చు నే జాన్సీ లక్ష్మి బాయ్ ల గజమేత్తి శత్రు శేషాన్ని గగ్గోలా పెట్టి మట్టుపర్చునే ఈ నేల తల్లి అమ్మ ఒడిలా లాలించి లాల పోయినే అంతటి సౌందర్య రాసి నా దేశం కుల మతాలు కు అతీత మై అందరు సమానమే అని చాటి చెప్పిన ఏకైక దేశం నా భారత దేశం ఒక్కరు ఆకలి దప్పుల కన్నీరును కూడా చూడలేని కృష్ణ దేవరాయలు పరిపాలన పొందిన ఏకవీర క్షేత్రం నా మాతృ దేశం దేశాన్ని కాపాడే అన్నదాత మన రైతు కష్టం ఎరిగిన నేల నేను కన్నుల కన్న నన్ను కన్న నా భారత దేశం నిత్యమై నిఖిల కొనియాడారు ఎందరో మహాను బావులు అందరికి వందనములు అంటూ కిర్తించిన అన్నమ్మయ్య పురందర దాసు శ్రీరామ దాసు త్యాగ రాయల నుకన్న నా పవిత్ర భారతవని అందుకోనుమా నీకు జయ మంగళ నీరాజనం ఎంతో మంది కవులను సైన్టిస్తులను గాయకులను సైనికులను రైతులను ఇలా ఎన్నో రంగాలలో ముందు కు సాగుతున్న నతల్లి భారత జాతికి ఎత్త రమ్మ హరతులు మనసు పరిమలించే ల ఎత్త రమ్మ హరతులు ఎన్నో దేవస్థానాలు నిర్వాన మైన ఈ భారత కాండకు మొక్కరమ్మ రెండు చేతులెత్తి మొక్కరమ్మ పాదాభివందవుగా జయము జయము జయ భారతి నీకు జగముల నెలే జయ హారతినీకు జయహో జయహో జయ భారతి మమతలు పంచె మాతృ భూమికి ఇది గో ఇదిగో మా మంగళ హారతి కరుణించే కల్పవల్లి కాపాడే కాశీపురి కారుణ్య దామిని కాంచిక పురి కాలాన్ని చాటే కన్యకా పురి కదిలింది కదిలింది శ్రీ షిరిడి సాయి పల్లకి కాపాడగా వచ్చింది శబరిమళ గిరి అదిగో అదిగో భద్రాద్రి అడుగులు వేయి అన్నవరం కి ఇదిగో ఇదిగో ఇంద్ర కిలాద్రి ఇచ్చటే వెలసింది కనకదుర్గ దేవి కడలి ల వచ్చింది కృష్ణ వేణి కను మరుగు కానిది నా కవితల ప్రవాహిని తీరు తీరు లాడింది తిరుమల నీదు అడుగునై వస్తా అంది అలమేలు మంగమ్మ శ్రీ వెంకట నాతకై గల గల మెరిసింది గంగమ్మ యమ యమ అంటూ అన్న దరికి చేరింది యమునమ్మ కనులలో నిలిచింది కావేరమ్మ కదిలింది కదిలింది కృష్ణమ్మ పాడింది పాడింది సరస్వతమ్మ విజయం నిచ్చే విజయవాడ కనక దుర్గమ్మ ధైర్య లక్ష్మి నీవే విజయ లక్ష్మి నీవే విద్య లక్ష్మి నీవే ఆదిలక్ష్మి నీవే అంబ భవాని మా భారతవాణి ఆయువు పెంచే అయిర్వేదం అధైర్య పరచని అధర్వనవేదం సమాజం ను కాపాడే సామవేదం యమ కింకారుల నుండి కాపాడగా వచ్చిన యజర్వేదం ఒక్కో ఋతువుకు ఒక్కో ప్రత్యేకతను తెలియ జేసిన రుగ్వేదం వసంతాలు పంచె వసంత రుతువు గ్రీస్మన్ని తగ్గించే గ్రీస్మరుతువు ఇలా ఒక్కో దానికి ఒక్కో పరమార్థం నిచ్చిన నా పుణ్య దేశం నా భారత దేశం ఇలా మన జన్మ సాఫల్యతను పెంచే ఇరవై ఏడు జన్మ నక్షత్రం లు మనలోని అహంను నిరవియోగం చేయవచ్చిన భారత భూమిలో ఇలా ఎన్ని ఎన్ని అద్భుతాలను తిలకింప చేసిన భారత భూమికి ప్రతి పౌరుడు శీరసు వంచి తలవాల్చ వలసిందే ఇంతటి కమనీయము రమనీయం ఇతర దేశములనందు వెదకిన దొరుకునా మనలను మనలోని మలినాలని మనలోని మనస్ఫర్ధలని తొలగింప చేసెనే నలుదిక్కులై మన వెంట ఉండి మనలను నడుపుతున్న తురుపు పడమర ఉత్తరం దక్షిణం ల కలయిక కల బోసిన ముసి ముసి నగవుల ముత్యాలు వెదజల్లే వెల కట్టలేని విలువ కలిగి యుండినది కద నా భారత దేశం

డా. మదిరాజు శ్రీలక్ష్మి

# దగ్గు బాధితులూ.. జర భద్రం

ఆరోగ్యం విషయంలో అందరూ జాగ్రత్తగా ఉండాల్సిందే. అయితే కొన్నిరకాల అనారోగ్య సమస్యలు ఉన్నవాళ్లు వానల వేళ మరింత జాగ్రత్తగా ఉండటం అవసరం.ఆరోగ్యం విషయంలో అందరూ జాగ్రత్తగా ఉండాల్సిందే. అయితే కొన్నిరకాల అనారోగ్య సమస్యలు ఉన్నవాళ్లు వానల వేళ మరింత జాగ్రత్తగా ఉండటం అవసరం. ముఖ్యంగా దగ్గు, ఆస్తమా, క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (సీఓపీడీ) సమస్యలతో బాధపడుతున్నవాళ్లు ఆహారం విషయంలో చేయాల్సిన, చేయకూడని పనులు కొన్ని ఉంటాయి.శ్వాసకోశ సమస్యలు ఉన్నవాళ్లు యాంటి ఇన్ఫ్లమేటరీ ఆహార పదార్థాలు తీసుకోవాలి. ప్రతిరోజూ ఆహారంలో ఒమేగా–3 ఫ్యాటీ ఆమ్లాలు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. ముఖ్యంగా ఈ వర్షాకాలంలో తీసుకునే ఆహారం అతి వేడిగా లేదా మరీ చల్లగా ఉండొద్దని నిపుణులు సూచిస్తున్నారు. ఉదాహరణకు చల్లటి ఐస్ క్రీమ్, యోగర్ట్ లాంటివి తీసుకుంటే గొంతులోని పొరలు దెబ్బతిని దగ్గు సమస్య పెరుగుతుంది. అలాగే వేడివేడి సూప్స్, పానీయాలు తాగినా గొంతులో చికాకు, నొప్పి అధికమవుతాయి.ఆస్తమా, సీఓపీడీతో బాధపడేవాళ్లు మంచి ఫ్యాట్స్ ఉండే అవిసె గింజలు, వాల్ నట్స్, సాల్మన్ చేపలు, ఫిష్ ఆయిల్ తీసుకోవాలి. మంచి కొవ్వులు ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరుస్తాయి. అలాగే ఇవి శరీరంలోని ఇన్ఫ్లమేషన్ను తగ్గిస్తాయి. ప్రస్తుతం ఫ్రిజ్ వాడకం పెరగడం వల్ల చాలారకాల ఆహార పదార్థాలను అందులో పెట్టేస్తున్నారు.

దాంతో వెంటనే వాటిలోంచి తీసి చల్లగా ఉన్నప్పుడే తింటున్నారు. అలాకాకుండా వాటిని కొద్దిసేపు బయటపెట్టి చల్లదనం తగ్గాక తీసుకున్నా మంచిదని చెబుతున్నారు న్యూట్రిషనిస్ట్లు. అలాగే వేడివేడిగా ఉన్నవి తిన్నా, తాగినా దగ్గు పెరగడంతో పాటు రోగనిరోధక శక్తి కూడా తగ్గుతుందట. అందువల్ల ఈ వర్షాకాలంలో శ్వాసకోశ సమస్యలు ఉన్నవాళ్లు అందరికంటే ఎక్కువ జాగ్రత్తగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచిస్తున్నారు.

# కాంగ్రెస్ అసమర్థ పాలనతోనే తెలంగాణలో ఆర్థిక సంక్షోభం: కేటీఆర్

హైదరాబాద్: వరుసగా రెండు నెలల పాటు తెలంగాణ ద్రవ్యోల్బణం మైనస్‌లోకి పోవడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పతనానికి స్పష్టమైన నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో తొమ్మిదేండ్ల పాటు దేశా నికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రాష్ట్రం, కేవలం ఎనిమిది నెలల కాంగ్రెస్ పాలనలో ఆర్థికంగా చితికిపోయిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న అస్తవ్యస్త ఆర్థిక విధానాలతోనే తెలంగాణకు ఈ దుస్థితి వచ్చిందని ఆరోపించారు. తెలంగాణ చరిత్రలో తొలిసారిగా జూన్, జులై నెలల్లో ద్రవ్యోల్బణం మైనస్‌లో నమోదైందన్నారు. జులైలో రాష్ట్ర ద్రవ్యోల్బణం -0.44శాతం ఉండగా, జాతీయ సగటు ం2.10శాతంగా ఉందని గుర్తు చేశారు. జూన్‌లో రాష్ట్రంలో -0.93శాతంగా ఉంటే, దేశవ్యాప్తంగా ం1.55శాతంగా ఉందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో డిఫ్లేషన్ (ద్రవ్యోల్బణం తగ్గుదల) మరింత తీవ్రంగా ఉందని కేటీఆర్ తెలిపారు.ద్రవ్యోల్బణం తగ్గడం సానుకూల సంకేతాలు కావన్న ఆయన.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఇది ప్రమాదకర సంకేతమని హెచ్చరించారు. ప్రజలు అత్యవసరాలకు మాత్రమే ఖర్చు చేస్తున్నారని, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక రంగాలన్నీ స్తంభించిపోయాయన్నారు. కొత్త ఉద్యోగాల కల్పన లేకపోవడం, ఆర్థిక కార్యకలాపాలు మందగించడమే ఈ



పరిస్థితికి కారణమన్న ఆర్థిక నిపుణుల సూచనలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక కార్యకలాపాలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని కేటీఆర్ మండిపడ్డారు. ఒకప్పుడు దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ ఇప్పుడు తిరోగమనంలోకి వెళ్లడం బాధాకరమని.. క్లూలెస్ కాంగ్రెస్ పాలనలో శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ నాశనమవుతోందని.. హోప్‌లెస్ గవర్నమెంట్, హెూప్‌లెస్ గవర్నెన్స్ అంటూ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమె త్తారు.ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఆశలు చూపించి మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. ఉద్యోగ కల్పనకు సంబంధించి ప్రభుత్వం దగ్గర ఎలాంటి స్పష్టమైన ప్రణాళిక లేదని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ఐటీ, ఫార్మా, రియల్ ఎస్టేట్ రంగాల్లో దూసుకెళ్లిందని, ఇప్పుడు ఆ రంగాలన్నీ కుదేలయ్యాయని ఆరోపించారు. ఆర్థిక వ్యవస్థను మళ్లీ గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం వెంటనే సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి పోకుండా ఉండడానికి తక్షణమే ఆర్థిక సంస్కరణలు, ఉద్యోగ కల్పన కార్యక్రమాలను ప్రభుత్వం ప్రారంభించాలని సూచించారు. లేకపోతే, తెలంగాణ ఆర్థిక భవిష్యత్తు మరింత దిగజారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రం మళ్లీ పురోగతి పథంలో నడవాలంటే, ప్రభుత్వం తన వైఫల్యాలను సరిదిద్దుకోవాలని కేటీఆర్ హితవు పలికారు.

## బంజారాహిల్స్ పెద్దమ్మ గుడి వివాదం ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు




హైదరాబాద్: బంజారాహిల్స్ రోడ్ నెం.12 పెద్దమ్మ గుడి కూల్చివేతపై (గురువారం) హైకోర్టు విచారణ చేపట్టింది. పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని భద్రంగా భద్రపరచాలని సూచించింది. విగ్రహం కూల్చివేతపై పూర్తి వివరాలు సమర్పించాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 18కు వాయిదా పెద్దమ్మ గుడి కూల్చివేతపై హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ నమోదైంది. అక్రమంగా కూల్చిన ఆలయాన్ని తక్షణమే నిర్మించాలని పల్లె వినోద్ కుమార్ అనే న్యాయవాది పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం విగ్రహాన్ని భద్రపరిచి.. కూల్చివేతలకు గల ఆధారాలను సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. బంజారాహిల్స్‌లోని పెద్దమ్మగుడి కూల్చివేతపై కొద్ది రోజులుగా వివాదం సాగుతోంది. కూల్చివేతకు నిరసనగా హిందూ సంఘాలు పెద్దఎత్తున నిరసనలు తెలిపారు. ఈ మేరకు గత మంగళవారం కుంకుమార్చాన పూజకు పిలుపునిచ్చారు హిందూ సంఘాల ప్రతినిధులు. ఈ పిలుపుతో పోలీసులు అప్రమత్తమయ్యారు. బంజారాహిల్స్‌కు వెళ్లే అన్ని మార్గాలనూ మూసివేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పెద్దమ్మగుడి దగ్గర భారీగా పోలీసులను మోహరించారు. కాగా, తాజాగా ఈ ఘటనపై హైకోర్టులో విచారణ జరిగింది.

## మద్యం ప్రియులకు బ్యాడ్ న్యూస్ ఈ నగరాల్లో మద్యం షాపుల బంద్




హైదరాబాద్: దేశ వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. హైదరాబాద్ మహా నగరం స్వాతంత్ర్య దినోత్సవ వేడు కలకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో శాంతి, భద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందకు మద్యం అమ్మకాలు నిలిచిపో నున్నాయి. వైన్ షాపులు ఆగస్టు 15వ తేదీన మూతపడున్నాయి. బార్స్, పబ్స్, మందు సప్లై చేసే రెస్టారెంట్లు మూతపడున్నాయి. హైదరాబాద్‌తో పాటు ఢిల్లీ, ముంబై, బెంగళూరు లాంటి నగరాలు కూడా డ్రై డే పాటించనున్నాయి.మాంసం దుకాణాలు బంద్హైదరాబాద్ నగరంలో ఆగస్టు 15, 16 తేదీల్లో మాంసం దుకాణాలు బంద్ ఉండనున్నాయి. ఈ మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ అధికారిక ప్రకటన చేశారు. ఆగస్టు 15, 16 తేదీల్లో మాంసం దుకాణాలు బంద్ అవ్వనున్నట్లు తెలిపారు. ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం కావటంతో మాంసం షాపులు బంద్‌లో ఉంటాయి. మరుసటి రోజు.. అంటే ఆగస్టు 16వ తేదీన శ్రీకృష్ణాష్టమి కావటంతో మాంసం దుకాణాలు బంద్ చేయాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది.

# పోలీసుల విద్యార్హతపై డీజీపీ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, ఆగస్టు 14: దేశంలోనే తొలిసారిగా తెలంగాణా పోలీస్ డిపోర్ట్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తున్న వారందరికీ గ్రాడ్యుయేషన్ ఉండాలని నిర్ణయించామని డీజీపీ జితేందర్ తెలిపారు. అందులోభాగంగా గురువారం హైదరాబాద్‌లో తెలంగాణా పోలీస్, బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీల మధ్య ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ మాట్లాడుతూ.పోలీస్ శాఖలో ఉద్యోగుల విద్యార్హతపై తెలంగాణ డీజీపీ జితేందర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా ఆయన ఉన్నతాధికారులతో సమావేశమ య్యారు.. పోలీస్ డిపోర్ట్‌మెంట్‌లో 10వ తరగతి, ఇంటర్ చదివి గతంలో ఈ పోలీస్ శాఖలో చేరారని గుర్తు చేశారు.అయితే వారికి గ్రాడ్యుయేషన్ కల్పించాలని పోలీస్ శాఖ నిర్ణయం తీసుకుం దన్నారు. వాని గ్రాడ్యుయేషన్ చేయించాలనే ఉద్దేశంతో అంబే ద్కర్ ఓపెన్ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చుకు న్నామని వివరించారు. డిపార్ట్‌మెంట్‌లో దాదాపు కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్స్.. 30 వేల మంది గ్రాడ్యుయేషన్ పూర్తి చేయని వారు ఉన్నట్లు తాము గుర్తించామని పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో




పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో అందరూ గ్రాడ్యుయేషన్ చేసిన వారిగా ఉండాలని తమ సంకల్పమని ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ స్పష్టం చేశారు.ఇక అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ గంటా చక్రపాణి మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల పోలీస్ శాఖలకంటే.. మనం అన్ని రకాలుగా ఉత్తమ స్థానంలో ఉన్నామ న్నారు. డీజీపీ జితేంద్రకి వచ్చిన అలోచనే ఇప్పుడు కార్యరూపం దాల్చిందని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో ప్రస్తుతం వివిధ విభాగాల్లో, పలు పోస్టుల్లో పని చేస్తున్న వారిలో కొందరికి డిగ్రీ అర్హత లేదని తెలిపారు. పలు కారణాలతో డిగ్రీ చేయకపోవడం లేదా డిగ్రీ మధ్యలోనే ఆపేసిన వాళ్లు సైతం ఉన్నారని వివరించారు.అలాంటి వారికి మా యూనివర్సిటీ ద్వారా ఓపెన్ డిగ్రీ చేసే అవకాశం కల్పిస్తున్నామన్నారు. అంతేకాకుండా.. వీళ్లకు అదనంగా పోలీసింగ్‌కి కావాల్సిన శిక్షణ సైతం అందిస్తా మని తెలిపారు. ఒక వైపు విధులు నిర్వహిస్తూనే.. మరోవైపు చదువుకునే వెసులుబాటు కల్పించనున్నామని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని ట్రైనింగ్ సెంటర్లను తాము ఈ అభ్యర్థుల వినియోగించుకోనున్నామని వీసీ ఘంటా చక్రపాణి చెప్పారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయాలని మాజీ ఎంపీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ఎర్రగడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కంచర్ల అశోక్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం ఎర్రగడ్డలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు.సమావేశంలో మాజీ కార్పొరేటర్ కంజర్ల శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి దూడల రవిగౌడ్, సికింద్రాబాద్ జిల్లా మైనార్టీ విభాగం చైర్మన్ మహ్మద్ మోసిన్ ఖురేషి, వైస్ చైర్మన్ మహ్మద్ సర్దార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎర్ర కృష్ణ కుమార్, నాయకులు భిక్షపతి, నర్సింగ్‌రావు, మహ్మద్ ఖాజా పాషా పాల్గొన్నారు.పోటీ చేయాలనే ఆలోచన లేదు..- సీఏ వేణుగోపాలస్వామిపంజాగుట్ట: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఎవరికి టిక్కెట్ ఇచ్చినా పది వేల మెజార్టీతో గెలిపిస్తామని, తనకు పోటీ చేయాలనే ఆలోచన లేదని సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సీఏ వేణుగోపాలస్వామి తెలిపారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస, బీజేపీ మధ్య పోటీఉంటుందని పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో స్వాతంత్ర్యానికి ముందు నుంచి ఉన్న ఫేమస్ ఫుడ్ స్పాట్స్

హైదరాబాద్ : సిటీలో గల్లీకో ఫేమస్ ఫుడ్ స్పాట్ ఉండొచ్చు. కానీ, నిజాం కాలం నుంచి ఆహార ప్రియులకు చేరువైన హెూటల్స్, కెఫేలను వేళ్లమీద లెక్కపెట్టవచ్చు. దశాబ్దాలు గడుస్తున్నా వాటి బ్రాండ్ విలువ పెరుగుతూ పోతుందే తప్ప తగ్గడం లేదంటే కచ్చితంగా ఆశ్చర్యపోక మానరు. 1947 కి ముందు ప్రారంభమై.. ఇప్పటికీ అదే అభిరుచితో భాగ్యనగర వాసులకు సేవలందిస్తున్న రుచి రెస్టారెంట్లు, కేఫ్‌లు, బేకరీలు సజీవ మైలురాళ్ళు. వాటిలోకి అడుగుపెడితే చరిత్రను స్వయంగా అనుభూతి చెందినట్లే అనిపిస్తుంది. భారత్79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోవడానికి సిద్ధమవుతున్న ఈ తరుణంలో.. హైదరాబాదీలు సగర్వంగా చెప్పుకునేలా తమ రుచులతో అలరిస్తున్న ఫేమస్ ఫుట్ స్పాట్స్ విశేషాలు మీకోసం..1. హమీదీ కన్ఫెక్షనర్స్1913లో టర్కిష్ వలసదారుడు ముహమ్మద్ హుస్సేన్ స్థాపించిన హమీదీ కన్ఫెక్షనర్స్ ప్రస్థానం.. మొదట ఓ సాధారణ వీధి బండి నుంచి మొదలైంది. ఇప్పుడు ప్రసిద్ధి చెందిన జౌజీ హల్వాను స్పెషల్ గా విక్రయించేవారు. ఈ రుచికి ప్రజల నుంచి విపరీతమైన స్పందన వచ్చింది. ఎంతలా అంటే.. కొన్నాళ్లలోనే ఈ బండి రుచులు చివరి నిజాం వంటశాల వరకూ పాకాయి. ఆ తర్వాత జౌజీ హల్వా నిజాంకి ఇష్టమైన డెజర్ట్‌గా మారింది. ప్రత్యేక సందర్భాలలో దీన్ని ఆర్డర్ చేయించుకుని తినేవాడు. తర్వాత ఈ స్వీట్ షాపుకు ఆనాటి నిజాం తన స్నేహితుడు,




టర్కిష్ రాజు సుల్తాన్ హమీద్ పేరును పెట్టాడు. శతాబ్దం తర్వాత కూడా హమీది ఇప్పటికీ ఈ సిగ్నేచర్ డిలైట్‌ను బాదం హల్వా, ఫిర్ని ఇతర సాంప్రదాయ స్వీట్‌లతో పాటు అందిస్తోంది. వంటకాల రుచీ మారలేదు.2. గ్రాండ్ హెూటల్1935లో ఆబిడ్స్‌లో 12 మంది ఇరానియన్ వలసదారులు గ్రాండ్ హెూటల్ హైదరాబాద్‌లో ప్రారంభించారు. ప్రజలకు హైదరాబాదీ బిర్యానీని అందించిన మొట్టమొదటి హెూటల్ ఇదే. సాధారణ ప్రజలకు ప్యాలెస్ స్థాయి రుచులను పరిచయం చేశారు. ప్రస్తుతం జలీల్ ఫరోఖ్ రూజ్ అదే కమ్మటి బిర్యానీని అందిస్తున్నారు. చికెన్/మటన్ బిర్యానీ, వీకెండ్స్ లో మటన్ నిహారీ, స్ట్రాంగ్ ఇరానీ చాయ్, బన్ మస్కా వంటకాలు ఈ హెూటల్ ప్రత్యేక రుచులు. దశాబ్దాలుగా స్థానికులకు, హైదరాబాదీ రుచులను కోరుకునే వారికి ఇది ఒక బెస్ట్ డెస్టినేషన్ గా అలలారుతోంది.3. గార్డెన్ కేఫ్, సికింద్రాబాద్‌రెండవ ప్రపంచ యుద్ధం ఉధృతంగా కొనసాగుతున్న సమయంలో.. అంటే1941లో గార్డెన్ కేఫ్ ప్రారంభమైంది. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత విద్యార్థులు, సైనికులు, స్థానికులకు ఇష్టమైన ప్రదేశంగా మారింది. ప్రఖ్యాత కళాకారుడు హుస్సేన్ తరచుగా ఇక్కడకు వచ్చేవాడు. చిత్రాలను గీస్తూ ఉండేవాడు. అయితే, మెట్రో లైన్ నిర్మాణ సమయంలో ఈ కేఫ్ తన స్థలాన్ని కోల్పోయింది. ఇప్పుడు ఒక చిన్న బేకరీ తరహాలో కొనసాగు తోంది అయినప్పటికీ, క్రేజ్ తగ్గడంలేదు.4. సుభాన్ బేకరీసుభాన్ బేకరీ 1948లో అధికారికంగా మొదలైంది. కానీ, స్వాతంత్ర్యా నికి పూర్వం ఇది నాంపల్లిలోని ఓ చిన్న ఇంటి నుంచి మొదలై ది. ఇప్పుడు ఈ బేకరీకి నగరం అంతటా ఎన్నో ఫ్రాంచైజీలు నడుపుతూ హైదరాబాద్ లో ప్రధాన వ్యాపార సంస్థగా ఎదిగింది. ఉస్మానియా బిస్కెట్లు, ప్లం కేకులు, బ్రెడ్లకు ప్రసిద్ధి చెందిన ఈ బేకరీ నుంచే..1950లలో అప్పటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ అల్పాహారం కోసం బ్రెడ్‌ను తెప్పించుకునేవారు. ప్రతి ఉత్పత్తిని ఇప్పటికీ ఎంతో జాగ్రత్తగా తయారు చేస్తూ ముందు తరాల నుంచి ఒకే రుచిని ప్రజలకు అందిస్తున్నారు.

## అన్ని రాష్ట్రాలకూ హైడ్రా అవసరం

- 3 నెలల్లో బతుకమ్మకుంట చెరువు నిర్మాణం అపూర్వం: ఢిల్లీ మునిసిపల్ అధికారుల బృందం



హైదరాబాద్: హైడ్రా వంటి సంస్థ ప్రతి రాష్ట్రంలో ఉండాలని ఢిల్లీ మునిసిపల్ అధికారుల బృందం అభిప్రాయపడింది. హైడ్రా ఉంటేనే చెరువులు, నాలాలు ఆక్రమణకు గురికాకుండా ఉంటాయని పేర్కొంది. అంబర్‌పేటలో హైడ్రా పునర్నిర్మించిన బతుకమ్మకుంట చెరువును ఆ బృందం బుధవారం సందర్శించింది. చెరువు చుట్టూ తిరిగి నిర్మాణాలను పరిశీలించింది.ఒకప్పుడు చెత్త, నిర్మాణ వ్యర్థాలతో నిండిన ప్రదేశాన్ని మూడు నెలల్లో చెరువులా తయారుచేయడం హైడ్రా గొప్పతనమని పేర్కొంది. ఢిల్లీ బృందానికి నేతృత్వం వహించిన డాక్టర్ ఆశిష్ మాట్లాడుతూ బతుకమ్మకుంట చెరువు అభివృద్ధిపై జాతీయస్థాయిలో చర్చ సాగుతోందన్నారు. కబ్జాల చెర నుంచి చెరువులకు విముక్తి కల్పించడం గొప్ప విషయమని కొనియాడారు.వేసవిలో రెండు మీటర్ల లోతు తవ్వగానే చెరువులో నీరు ఉబికి వచ్చిన వీడియోలు ఆశ్చర్యం కలిగించాయన్నారు. ఢిల్లీలో కూడా చాలా చెరువులు కబ్జాకు గురయ్యాయని, హైడ్రా వంటి సంస్థతో వాటిని ఆక్రమణల చెర నుంచి విడిపించి, పునర్నిర్మించేందుకు కృషి చేస్తామని చెప్పారు. బతుకమ్మకుంట చెరువు ఇన్‌లెట్, ఔట్‌లెట్‌ల ఏర్పాటు, వాటి పనితీరును హైడ్రా అధికారులను అడిగి తెలుసుకున్నామని చెప్పారు.

# బస్సులో మహిళతో పరిచయం పెంచుకుని ఆమెను అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లి.

నర్సాపూర్, ఆగస్ట్ 14 : మెదక్ జిల్లా నర్సాపూర్ మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం 5 గంటల సమయంలో నర్సాపూర్ అటవీ ప్రాంతంలో 38 ఏండ్ల మహిళపై దాడి చేసి తులం బరువు కలిగిన రెండు బంగారు చెవి రింగులు దోపిడి చేసిన సంగతి తెలిసిందే. సంచలనం సృష్టించిన ఈ దోపిడి కేసుకు సంబంధించిన వివరాలను మెదక్ ఎస్పీ కార్యాలయంలో అదనపు ఎస్పీ మహేందర్‌తో కలిసి ఎస్పీ డీవీ శ్రీనివాసరావు గురువారం వెల్లడించారు.ఎస్పీ డీవీ శ్రీనివాస రావు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం మదుల్వాయి గ్రామానికి చెందిన గజ్జల భిక్షపతి (27) అనే వ్యక్తి మెదక్‌లో ఆర్టీసీ బస్సు ఎక్కి నర్సాపూర్ వైపు వస్తుండగా బస్సులో బాధితురాలితో పరిచయం పెంచుకున్నాడు. మద్యం, చేపలు, డబ్బు ఇస్తానని ప్రలోభపెట్టి నర్సాపూర్‌లో ఆమెతో కలిసి బస్సు దిగి మద్యం కొనుగోలు చేశాడు. అనంతరం ఆమెను సమీప అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి అక్కడ మద్యం సేవించారు. అనంతరం మద్యం మత్తులోకి జారుకున్న సదరు మహిళపై దాడి చేసి బంగారు రింగులు లాక్కొని పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకొని నర్సాపూర్ సీఐ జాన్‌రెడ్డి ఆధ్వర్యంలో విచారణ ప్రారంభించారు. విచారణలో భాగంగా నర్సాపూర్‌లోని వైన్స్ షాపులో కీలకమైన సీసీటీవీ ఆధారాలను,




నిందుతుడు వేసుకున్న బట్టలు, ఆనవాళ్లకు సంబంధించి కీలకమైన సమాచారాన్ని విచారణ బృందం స్వీకరించారు. గురువారం ఉదయం నిందితుడికి సంబంధించిన నమ్మదగిన సమాచారం మేరకు సంగారెడ్డి జిల్లా గుమ్మడిదలలో అరెస్ట్ చేసి అతని దగ్గర నుండి దొంగిలించిన ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.జైలు నుండి విడుదలైన రెండు రోజులకే దోపిడీ.నిందుతుడు బిక్షపతి గతంలో పలు నేరాల్లో అరెస్ట్ కావడం జరిగిందని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు వెల్లడించారు. మొదటి భార్యకు విడాకులు ఇచ్చిన అనంతరం మూడు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకొని రెండో భార్యతో గుమ్మడిదలలో నివసిస్తున్నాడు. మద్యం, జూదం వంటి వ్యసనాలకు బానిస కావడమే కాక విలాసవంతమైన జీవనశైలికి కూడా అలవాటు పడిన భిక్షపతి ఖర్చుల నిమిత్తం ఆస్తి నేరాలకు పాల్పడ్డాడునిందితుడు భిక్షపతి 2015లో మెదక్ టౌన్ పీఎస్ పరిధిలో దొంగతనం కేసులో మొదటి సారిగా అరెస్ట్ అయ్యాడు. ఆ తర్వాత వివిధ పోలీస్ స్టేషన్ పరిధుల్లో పది ఆస్తి నేరాలు, అలాగే ఒక పోక్సో కేసులో కూడా నిందుతుడిగా ఉన్నాడు. ఇటీవల గుమ్మడిదల పీఎస్ పరిధిలో చేసిన నేరాల్లో అరెస్టై ఈ నెల 11వ తేదీన కంది జైలు నుండి విడుదలయ్యాడు. బుధవారం భిక్షపతి తన పాత కేసుల విషయంలో న్యాయవాదిని కలిసేందుకు మెదక్ వెళ్లి తిరుగు ప్రయాణంలో బస్సులో బాధితురాలితో పరిచయం పెంచుకొని ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు.జైలు నుండి విడుదలైన రెండు రోజులకే నిందితుడు మరో దోపిడి చేయడం గమనార్హం. 24 గంటల వ్యవధిలోనే దోపిడి కేసును ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసి దొంగ సొత్తును రికవరీ చేసిన తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐ జాన్‌రెడ్డి, ఎస్ఐ లింగం, కానిస్టేబుల్ శ్రీకాంత్ బృందాన్ని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ మహేందర్ అభినందించి రివార్డులు అందజేశారు.

## వాకిటి లక్ష్మారెడ్డి వర్ధంతిని విజయవంతం చేయండి : ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



నర్సాపూర్, ఆగస్ట్ 14 : స్వర్గీయ వాకిటి లక్ష్మారెడ్డి 26వ వర్ధంతి వేడుకలు రేపు నర్సాపూర్ మున్సిపాలిటీలోని కంజర్ల ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే ప్రతి ఏటా లక్ష్మారెడ్డి స్మారకార్థం నిర్వహించే రక్త దాన శిబిరాన్ని కూడా నిర్వహించడం జరుగుతుందని ఆమె వెల్లడించారు.తన భర్త లక్మారెడ్డి వర్ధంతి వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, శ్రేయోభిలాషులు, కార్యకర్తలు పాల్గొని ఆయనకు నివాళులర్పించి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి కోరారు.

# దేశ ఐక్యతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి : పవన్ కళ్యాణ్



**అమరావతి:** స్వాతంత్ర్య దినోత్సవానికి సన్నద్ధమైన దేశ ప్రజలందరికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగాల పునాదులపై నిర్మితమైన స్వతంత్ర ప్రజాస్వామ్య సౌధం మన దేశమని కొనియాడారు. మువ్వన్నెల జెండా సగర్వంగా రెపరెపలాడుతోంది అంటే ఆ త్యాగధనుల ఆత్మార్పణల ఫలితమే అని గుర్తు చేశారు.దేశ ఐక్యత, శాంతిసౌభాగ్యాల సాధనలో ప్రతి ఒక్కరం భాగస్వాములం కావాలని పవన్ కళ్యాణ్ సూచించారు. నుదిటి సిందూరం చూసి కాల్చి చంపేసే ఉగ్ర మూకలను తుదముట్టించామని తెలిపారు. వారిని పెంచి పోషిస్తున్న ముష్కరులను అన్ని విధాలుగా కట్టడి చేసే శక్తి సామర్థ్యాలు మనకు ఉన్నాయని ధీమా వ్యక్తం చేశారు. రక్షణ , అంతరిక్ష రంగాల్లో అభేద్యమైన స్థాయికి మన భారత దేశం చేరు తున్నందుకు ప్రతి ఒక్కరం గర్విద్దామని చెప్పారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దృఢ నాయ కత్వంలో రక్షణపరంగానే కాకుండా ఆర్థికంగా పటిష్ట స్థితిలో ఉంటూ.. అంతర్జాతీయంగా మూడో స్థానానికి చేరువయ్యామని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ సమగ్రతకు, సార్వభౌమత్వానికి ఎట్టి పరిస్థితుల్లో కలగకుండా ఒకే తాటిపై ఉండటం మన బాధ్యతని పవన్ కళ్యాణ్ ఉద్ఘాటించారు.

# పులివెందులలో న్యాయం, ధర్మం గెలిచింది: మారెడ్డి లతారెడ్డి

కడప, ఆగస్టు14 : పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి ఘనవిజయం సాధించారు. 6,050 ఓట్ల మెజారిటీతో టీడీపీ అభ్యర్థి లతారెడ్డి గెలిచారు. ఈ సందర్భంగా లతారెడ్డి మీడియాతో మాట్లాడారు. పులివెందులలో న్యాయం, ధర్మం గెలిచిందని ఉద్ఘాటించారు. ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్నినిలబెట్టుకుంటామని చెప్పుకొచ్చారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కూడా ఓడిస్తామని ధీమా వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వంపై ఉన్న నమ్మకమే పులివెందుల విజయం: హోంమంత్రి అనితజగన్‌పై ఎంత వ్యతిరేకత ఉందో పులివెందుల తీర్పే చెబుతోందని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. పులివెందులలో వైసీపీకి డిపాజిట్ కూడా రాలేదని పేర్కొన్నారు. పోలీసులను వైసీపీ నేతలు తప్పుబట్టడం సరికాదని చెప్పుకొచ్చారు. గతంలో పులివెందులలో ధైర్యంగా ఓట్లు వేసే పరిస్థితులు లేవని తెలిపారు. ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజలు స్వేచ్ఛగా ఓట్లు వేశారని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంపై ఉన్న నమ్మకమే పులివెందుల విజయమని ఉద్ఘాటించారు. జగన్ మోహన్ రెడ్డికి పులివెందుల



ఓటమి ఓ చెంప దెబ్బ అని విమర్శించారు. చంద్రబాబు నాయుడు వయసును కూడా గౌరవించకుండా జగన్ నోటి దురుసుతనంగా వ్యవహారించడం వైసీపీ సంస్కృతికి పరాకాష్ట అని ధ్వజమెత్తారు. పులివెందుల ప్రజలు ప్రజాస్వామ్యంపై నమ్మకాన్ని, విలువను పెంచారని చెప్పుకొచ్చారు. తనకు పోలీసులు రక్షణ పెంచమని ఓ వైపు కోరుతూనే.. మరోవైపు పోలీసులపై నమ్మకం లేదని ధూషించటం జగన్ దిగజారుడు తనానికి నిదర్శనమని హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్త చేశారు.పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచింది: మంత్రి సవితపులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచిందని మంత్రి సవిత తెలిపారు. అభివృద్ధి కోసమే ప్రజలు ఈ తరహా తీర్పు ఇచ్చారని చెప్పుకొచ్చారు. వచ్చే ఎన్నికల్లో జగన్ పులివెందుల కోటను బద్దలు కొడతామని మంత్రి సవిత హెచ్చరించారు.ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగాయి: మంత్రి రాంప్రసాద్‌రెడ్డిప్రజాస్వామ్యబద్ధంగా పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలు జరిగాయని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై నమ్మకంతో ప్రజలు విజయం కట్టబెట్టారని ఉద్ఘాటించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ టీడీపీదే విజయమని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి వ్యక్తం చేశారు.

# వైసీపీలో తీవ్ర విషాదం కీలక నేత కన్నుమూత

**కోనసీమ జిల్లా, ఆగస్టు14:** రామచంద్రపురం జెడ్పీటీసీ మేర్నీడి వెంకటేశ్వరరావు (59) ఆకస్మికంగా మృతిచెందారు. ఆయన స్వగ్రామం రామచంద్రపురం మండలం తోటపేట గ్రామం. 2021లో జెడ్పీటీసీ ఎన్నికల్లో వైసీపీ తరుపున మేర్నీడి వెంకటేశ్వరరావు విజయం సాధించారు. మేర్నీడి వెంకటేశ్వరరావు మృతితో తోటపేట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.మేర్నీడి వెంకటేశ్వం ్రావు మృతి పట్ల వైసీపీ నేతలు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబాన్ని వైసీపీ నేతలు పరామర్శించి ధైర్యం చెబుతున్నారు. వైసీపీకి మేర్నీడి వెంకటేశ్వరరావు అందించిన సేవలను ఆ పార్టీ నేతలు కొనియాడుతున్నారు. ఆయన భౌతికంగా లేరు కానీ సేవలు చిరస్మరణీయమని నేతలు పేర్కొన్నారు. మేర్నీడి వెంకటేశ్వరరావు ఆకస్మికంగా మృతిచెందడం చాలా బాధాకరమని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి భగవంతుడు శక్తిని ఇవ్వాలని కోరుకుంటున్నామని వైసీపీ నేతలు చెప్పుకొచ్చారు.



# పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల విజయంపై టీడీపీ నేతల హర్షం

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలకు తెరపడింది. రెండు స్థానాలను భారీ మెజార్టీతో టీడీపీ కైవసం చేసుకుంది. ఏపీ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి సొంత గడ్డపై 30 ఏళ్ల తర్వాత టీడీపీ తన జెండా ఎగరవేసింది. దీంతో పార్టీ అగ్రనేతలతో సహా ప్రతి ఒక్కరూ.. సంబరాలు చేసుకుంటున్నారు. ప్రజలు ప్రజాస్వామ్యానికి మద్దతు తెలిపారని హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రజాస్వామ్యం గెలిచింది.. లోకేశ్ఈ నేపథ్యంలో టీడీపీ ఘన విజయంపై ఏపీ ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. పులివెందుల, ఒంటిమిట్ట ప్రజలు వెనుకబడిన తనాన్ని వదిలి అభివృద్ధిని కోరుకున్నారని తెలిపారు. గడచిన 30 ఏళ్లలో తొలిసారి పులివెందులలో నిజమైన ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగాయని పేర్కొన్నారు. అక్కడి ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం లభించిందని చెప్పారు. ఎన్నికల్లో గెలుపొందిన లతా రెడ్డి, కృష్ణారెడ్డికి అభినందనలు తెలిపారు. టీడీపీ అభ్యర్థులను గెలిపించిన స్థానిక ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలను మంత్రి లోకేశ్ తెలియజేశారు. నారా భువనేశ్వరి హర్షం.పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో గెలిచిన లతా రెడ్డికి సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఫోన్ చేశారు. ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచినందుకు లతా రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎన్నికల నిర్వాహణ, ఫలితాలపై ఆరా తీశారు. ఈ విజయం ప్రజాస్వామ్యానికి లభించిన గెలుపని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు కూటమి పట్ల ఉంచిన నమ్మకానికి ఇది నిదర్శనమని హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ కోసం కష్టపడిన ప్రతి నాయకుడికి, కార్యకర్తలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. మహిళలు రాజకీయాల్లో రాణించాలని పేర్కొన్నారు. ప్రజలతో కలిసి పనిచేస్తూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని భువనేశ్వరి దిశానిర్దేశం చేశారు.డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు..పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల ఫలితాలపై ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు హర్షం వ్యక్తం చేశారు. ఎప్పుడైతే ప్రజలు స్వేచ్ఛగా ఎన్నికల్లో పాల్గొనగలిగే వాతావరణం




వచ్చిందో.. అప్పుడే చాలా పెద్ద విజయం వస్తుందని అంచనా వేశామన్నారు. వైసీపీకి డిపాజిట్ కూడా రాకుండా పులివెందుల్లో కూటమి విజయం సాధించిందని చెప్పుకొచ్చారు. ఈ ఎన్నిక తర్వాత కూడా వైసీపీ నేతలు.. మళ్లీ వస్తున్నాం.. వచ్చిన తర్వాత తోలు తీస్తాం.. సప్త సముద్రాల అవతల ఉన్నా పట్టుకొస్తామని మాట్లాడటం సమంజసం కాదని కౌంటర్ ఇచ్చారు. కాకులు దూరని కారడవి.. చీమలు దూరని చిట్టడవి పులివెందుల అని మాట్లాడుతుంటారు. అటువంటి చోట బీటెక్ రవి ఉదయించాడని రఘురామ చెప్పుకొచ్చారు.మంత్రి అనగాని సత్యప్రసాద్...ఒకే.. ఒక ఉపఎన్నిక పులివెందలు కోటను బద్ధలు కొట్టిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా పులివెందుల, ఒంటిమిట్ట విజయాలపై ఆయన మాట్లాడారు. ఈ ఎన్నిక దశాబ్దాలుగా ఉన్న బానిస సంకెళ్లను తెంచేసిందని తెలిపారు. పులివెందుల గడ్డపై పసుపు జెండా ఎగిరిందని హర్షం వ్యక్తం చేశారు. సొంత ఇలాకాలో వైసీపీ అభ్యర్థి కనీసం డిపాజిట్ కూడా దక్కించుకోలేకపోయారంటే.. ప్రజలు జగన్‌పై ఎంత కసిగా ఉన్నారో అర్థమవుతోందని చురకలు పెట్టారు. ఇది వైసీపీ ఓటమి కాదు.. జగన్ అహంకారానికి చెంపదెబ్బ అని ఘాటుగా విమర్శించారు. అవినీతి, అణచివేత, అరాచకానికి వ్యతిరేకంగా ప్రజలు ఇచ్చిన చరిత్రాత్మక తీర్పు ఈ విజయమని స్పష్టం చేశారు. మీ అరాచక నాయకత్వానికి ప్రజలు గుడ్‌బై చెప్పారు.. బైబై జగన్.. అని ఆయన ఎద్దేవా చేశారు.మంత్రి నారాయణ.పులివెందులలో అభివృద్ధి, సంక్షేమం గెలిచిందని పురపాలక శాఖ మంత్రి నారాయణ హర్షం వ్యక్తం చేశారు. పులివెందుల, ఒంటిమిట్ట ఉపఎన్నికల విజయంపై ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో ఓటర్లు వైసీపీకి వ్యతిరేకంగా ఉన్నారని తెలిసి, ప్రణాళిక ప్రకారం అడ్డుకోవాలని చూశారని ఆరోపించారు. 30 ఏళ్ల తర్వాత పులివెందుల ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటుహక్కు వినియోగించుకున్నారని తెలిపారు. ఈ ఫలితాలతో జగన్ కు కనువిప్పు కలగాలని హితవు పలికారు. వైసీపీ అభ్యర్థికి డిపాజిట్ కూడా రాలేదంటే ఆ పార్టీ పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవాలని నారాయణ విమర్శించారు.మంత్రి డోలా.పులివెందుల, ఒంటిమిట్ట ఉప ఎన్నికలో టీడీపీ విజయంపై మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడారు. పులివెందుల ఫలితాలు ముందే తెలిసే జగన్ పిచ్చిపట్టినట్టు ప్రవర్తించాడని విమర్శి ంచారు. సొంత ఊరిలో ప్రజలు డిపాజిట్లు లేకుండా ఓడిం చారంటే జగన్ ఎంత అరాచకవాదో అర్థమవుతోందని తెలిపారు. ఓడిపోయినా.. ప్రజల గొంతులు కోస్తామంటూ కార్యకర్తల్ని రెచ్చిగొడుతున్నారని విమర్శించారు. జగన్ ప్రవర్తనే అతన్ని పతనం చేస్తోందని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికతో పులివెందులలో వైసీపీ కూసాలు కదిలాయని అన్నారు. 4 దశాబ్దాల తర్వాత పులివెందులలో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకున్నారని చెప్పుకొచ్చారు. ఇన్నాళ్లూ.. అక్రమాలు, అరాచకాలు, దౌర్జన్యాలతో వైఎస్ కుటుంబం పులివెందులలో గెలుస్తోందని, ఇక నుంచి పులివెందులలో రౌడీ రాజకీయాలు చెల్లవని వార్నింగ్ ఇచ్చారు.

# భారీ వర్షాల కారణంగా శ్రీశైలం ప్రాజెక్టు 7 గేట్లు ఎత్తి నీటి విడుదల



**అమరావతి :** ఏపీలోని నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టుకుఎగువ నుంచి భారీగా వరద నీరు వస్తుండడంతో నీటి పారుదలశాఖ అధికారులు 7 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి వస్తున్న నీటితో శ్రీశైలంలోకి 1,87,542 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా 2,87,6840 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు.పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 35 వేల క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,336 క్యూసెక్కులు విడుదల చేస్తున్నట్లు అధికారులు వివరించారు. 6 స్పిల్‌వే గేట్ల ద్వారా 1,62,942 క్యూసెక్కుల నీటిని విడుదల చేశామని చెప్పారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులకు గాను 882.10 అడుగులకు నీరు వచ్చి చేరిందన్నారు. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలకు ప్రస్తుతం 199.27 టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు.

# జగన్ తన బుద్ధి మార్చుకోవాలి పల్లా శ్రీనివాస్ రావు ఫైర్

**అమరావతి, ఆగస్టు14 :** పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి ఘనవిజయం సాధించారు. 6,735 ఓట్ల మెజారిటీతో టీడీపీ అభ్యర్థి లతారెడ్డి గెలిచారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు స్పదించారు. పులివెందుల ప్రజలకు ఒక రోజు ముందుగానే స్వాతంత్ర్యం వచ్చిందని ఉద్ఘాటించారు. ఏబీఎన్‌తో పల్లా శ్రీనివాస్ రావు మాట్లాడారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగాయని తెలిపారు. 30 ఏళ్ల తర్వాత ఓటు వేశామని ఓటర్లు బ్యాలెట్ బాక్స్‌ల్లో వేశారని వెల్లడించారు. జగన్ ఇప్పటికైనా రాజకీయ నాయకుడిగా ఎలా ఉండాలో తెలుసుకోవాలని హితవు పలికారు. నరకానికి ఎవరు వెళ్తారో జగన్‌కే తెలుస్తోందని విమర్శించారు. కల్తీ మందు అమ్మి ప్రజల ప్రాణాలను బలిగొన్న జగన్ నరకానికి వెళ్తారని ఆక్షేపించారు. ఇప్పటికైనా జగన్ తన బుద్ధి మార్చుకోవాలని పల్లా శ్రీనివాస్ రావు హితవు పలికారు.జగన్ వైసీపీ జెండా పీకేయడం ఖాయం: మంత్రి అచ్చెన్నాయుడు పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలో 6,735 ఓట్లు సాధించిన టీడీపీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డికి



మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అభివృద్ధే తెలుగుదేశం పార్టీని గెలిపించిందని ఉద్ఘాటించారు. పులివెందుల ప్రజలు అభివృద్ధి, సంక్షేమం పట్ల నిబద్ధత కలిగిన టీడీపీపై విశ్వాసం ఉంచారని నొక్కిచెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, పేదల సంక్షేమ పథకాలు,పెట్టుబడుల ఆకర్షణ, ఉద్యోగావకాశాలు టీడీపీని గెలిపించాయని చెప్పుకొచ్చారు. పులివెందుల ప్రజలు జగన్‌పై వ్యతిరేకతతో ఉన్నారని.. అందుకే వైసీపీ అభ్యర్థి డిపాజిట్ కోల్పోయారని అన్నారు. జగన్ అడ్డాలో టీడీపీ అందరి అంచనాలకు మించిన ఆధిక్యతతో ఘన విజయాన్ని సాధించిందని ఉద్ఘాటించారు. జగన్ వైసీపీ జెండా పీకేయడం ఖాయమని విమర్శించారు. జగన్ అరాచక, నిరంకుశ, అవినీతి పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు ఇదని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.ఓటు హక్కుతో జగన్ చెంప చెల్లుమనిపించారు: ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పులివెందుల టీడీపీ గెలుపుపై విజయనగరం ఎంపీ కలిశెట్టి జగన్‌కు జ్ఞానోదయమని హితవు పలికారు. జగన్ రెడ్డి నోటి దురుసుతనం తగ్గించుకొని తనని తాను సరిదిద్దుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యం గెలిచిందనే సంతోషంలో పులివెందుల ప్రజానీకం సంబరాలు జరుపుకుంటున్నారని ఉద్ఘాటించారు. పులివెందుల ప్రజలు తమ ఓటు హక్కుతో జగన్ మోహన్ రెడ్డి చెంప చెల్లుమనిపించారని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు విమర్శించారు.

# తల్లీబిడ్డపై చిరుత దాడి

## గాయపడ్డ చిన్నారికి ఆసుపత్రిలో చికిత్స



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో చిరుత దాడులు కలవరం సృష్టిస్తున్నాయి. తిరుమల ఘాట్‌రో డ్డులో చిరుతల సంచారం కలకలం రేపుతుండగా నంద్యాల జిల్లా శ్రీశైలం 0 సమీపంలో బుధవారం రాత్రి తల్లీ బిడ్డలపై దాడి చేసి గాయపరిచింది. శ్రీశైలానికి 12 కి.మీ దూరంలోని చెంచుగూడెం చిన్నారుట్లలో తల్లి అంజ మ్మ తన బిడ్డతో కలిసి నిద్రపోయింది. రాత్రి చిరుత ఒక్కసారిగా ఇద్దరిపై దాడి చేసి చిన్నారిని ఎత్తుకెళ్లింది. తండ్రి అంజయ్య కేకలు వేయడంతో చిరుత చిన్నారిని వదిలివెళ్లింది. గాయపడ్డ చిన్నారిని సున్నిపెంట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందజేస్తున్నారు.సమాచారం అందుకున్న అటవీ, పోలీసు, రెవెన్యూ అధికారులు గ్రామాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిరుత అటవీ ప్రాంతంలో సంచరిస్తున్నందున గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# మాజీ ఎమ్మెల్యే సంచలన కామెంట్స్ నా నిశ్శబ్దం విప్లవం అవుతుంది

**అనంతపురం:** ఎవరికైనా సమాధానం చెప్పే దమ్ము, ధైర్యం తనకు ఉన్నాయని, తాటాకు చప్పుళ్లకు భయపడనని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరిఅన్నారు. సాయినగర్‌లోని ఆసుపత్రి సమస్యపై సమగ్ర వివరాలు సేకరిస్తున్నానని, ఆ వివరాలతో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌ను కలుస్తానని స్పష్టం చేశారు. అందరి లెక్కలు తేలుస్తానని, వడ్డీతో సహా తిరిగి ఇస్తానని హెచ్చరించారు. రాంనగర్‌లోని తన నివాసంలో బుధవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. జగన్ పత్రికకు, కొందరు



పాత్రికేయులకు అనంతపురంలో వైకుంఠం తప్ప ఎవరూ కనిపించడం లేదని విమర్శించారు. తాను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీని కాదని, సామాన్య కార్యకర్తనని అన్నారు.తనకు మరొకరితో పోటీ అని జగన్ పత్రికలో రాశారని, తనకు ఎవరితోనూ పోటీ లేదని, తనతో తనకే పోటీ అని అన్నారు. మున్సిపల్ చైర్మన్‌గా, ఎమ్మెల్యేగా 72 ఎకరాల్లో శిల్పారామం, పార్కుల్లో జిమ్స్, కమ్యూనిటీ హాల్స్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, చెరువుకట్టపై రోడ్డు, పార్కు ఏర్పాటు చేశానని, అయినా తన హయాంలో అభివృద్ధి కుంటుపడిందని రాయడం ఏమిటని ప్రశ్నించారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సూర్యానగర్ రోడ్డు, ఎన్టీఆర్ మార్గ్, హౌసింగ్ బోర్డు రోడ్లు వేయించామని అన్నారు.

# రాగల 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు

**విశాఖపట్నం, ఆగస్ట్ 14:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతోందని వాతావరణ శాఖ అధికారి జగన్నాథ కుమార్ వెల్లడించారు. శుక్రవారం ఇది మరింత బలపడి సుస్పష్ట అల్ప పీడనంగా మారే అవకాశముందన్నారు. గురువారం విశాఖపట్నంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. పశ్చిమ మధ్య వాయువ్య బంగాళాఖాతంలో ఈ అల్పపీడనం కొనసాగుతోందన్నారు. ఇది పశ్చిమ వాయువ్య దిశగా ఉత్తరాంధ్ర – ఒడిశా వైపు కదిలే అవకాశం ఉందని తెలిపారు. రాగల వారం రోజుల పాటు రాష్ట్రంలో చెదురుమదురు వర్షాలు పడే అవకాశాలున్నాయని పేర్కొన్నారు.రానున్న 24 గంటల్లో రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు ఒకటి రెండు చోట్ల పడవచ్చని చెప్పారు. ఈ నేపథ్యంలో సముద్ర తీరం వెంబడి 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందన్నారు. దీంతో సముద్రంలో వేటకు వెళ్ల వద్దని మత్స్యకారులకు ఆయన సూచించారు. కళింగపట్నం, భీమునిపట్నం, విశాఖపట్నం, మచిలీపట్నం, గంగవరం,



కాకినాడ ఓడరేవుల్లో మూడో నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశామని వివరించారు.ప్రకాశం బ్యారేజీ వద్ద పరిస్థితి.విజయవాడలోని ప్రకాశం బ్యారేజి వద్ద వరద నీరు పెరుగుతోంది. ప్రస్తుత ఇన్, ఔట్ ఫ్లో 5,52,640 క్యూసెక్కులుగా ఉంది. మరి కాసేపట్లో 2వ ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందని సమాచారం. అయితే కృష్ణానదికి వరద పోటు ఎత్తడంతో.. ఆ నది పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం సూచించింది. ఏ సమయంలోనైనా.. అత్యవసర సహాయం కోసం 112, 1070 నెంబర్లను సంప్రదించాలని కోరింది. ఇక కృష్ణానదిలో ప్రయాణించడం కానీ.. ఈతకు వెళ్ళడం.. చేపలు పట్టడం వంటి పనులు చేయవద్దని ప్రజలకు వివరించింది. ఈ మేరకు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ఒక ప్రకటనలో వెల్లడించారు.శ్రీశైలం జలాశయం వద్ద పరిస్థితినంద్యాల జిల్లాలోని శ్రీశైలం జలాశయానికి వరద నీరు క్రమంగా తగ్గుతుంది. జలాశయం 5 రేడియల్ క్రస్ట్ గేట్ 10 అడుగులు మేర ఎత్తివేశారు. నదిలో ఇన్ ఫ్లో: 77,965 క్యూసెక్కులు ఉండగా.. ఔట్ ఫ్లో: 1,99,122 క్యూసెక్కులుగా ఉంది. జలాశయంలో పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు. ప్రస్తుతం 882 అడుగుల మేర నీరు ఉంది. ఇక పూర్తి స్థాయి నీటి నిల్వ: 215.8070 టీఎంసీలు. ప్రస్తుతం: 198.8120 టీఎంసీలుగా ఉంది. మరోవైపు కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుంది.

# ఈ ఏడాది 1090 మంది సిబ్బందికి శౌర్య, సేవా పతకాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 14 :** 2025 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కేంద్రం 1,090 మంది సిబ్బందికి శౌర్య, సేవా పతకాలు ప్రదానం చేయనుంది. పోలీసు, అగ్నిమాపక సేవలు, హెూమ్ గార్డ్, సివిల్ డిఫెన్స్, కరెక్షనల్ సర్వీసెస్(జైళ్ల శాఖ) నుండి మొత్తం 1,090 మంది సిబ్బందికి ఈ అవార్డులు ప్రదానం చేయనున్నారు. వారి అసాధారణ కృషి, విధుల పట్ల అంకితభావం చూపించిన వారికి ఈ శౌర్య, సేవా పతకాలు ప్రదానం చేస్తారు. ఈ గౌరవాలలో 233 శౌర్య పతకాలు 99 రాష్ట్రపతి విశిష్ట సేవ పతకాలు 758 మెరిటోరియస్ సర్వీస్ పతకాలు ఉన్నాయి. విధి నిర్వహణలో ఎదుర్కొనే ప్రమాదాలను పరిగణనలోకి తీసుకుని.. ప్రాణాలను కాపాడటం, ఆస్తిని రక్షించడం, నేరాలను నిరోధించడం లేదా నేరస్థులను పట్టుకోవడంలో అరుదైన లేదా స్పష్టమైన ధైర్యసాహసాలకు శౌర్య పతకాన్ని ప్రదానం చేస్తారు. ఈ ఏడాది ఇవ్వబోతున్న 233 శౌర్య పురస్కారాలలో 152 మంది జమ్మూ కాశ్మీర్ ప్రాంతానికి



చెందినవారు. 54 మంది వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల నుండి, ముగ్గురు ఈశాన్య ప్రాంతాల నుండి, 24 మంది ఇతర ప్రాంతాల నుండి ఉన్నారు. గ్రహీతలలో 226 మంది పోలీసు సిబ్బంది, ఆరుగురు అగ్నిమాపక సేవల నుండి, ఒకరు హెూమ్ గార్డ్ అండ్ సివిల్ డిఫెన్స్ నుండి ఉన్నారు. ఇక, మెరిటోరియస్ సర్వీస్ పతకం విధుల పట్ల అంకితభావం చూపించిన వారికి ప్రదానం చేస్తారు. 99 గ్రహీతలలో, 89 మంది పోలీసు సేవల నుండి, ఐదుగురు అగ్నిమాపక సేవల నుండి, ముగ్గురు సివిల్ డిఫెన్స్ ఇంకా హెూమ్ గార్డ్ నుండి, ఇద్దరు కరెక్షనల్ సర్వీసెస్ నుండి ఉన్నారు. 758 మంది ఎంఎస్ఎం గ్రహీతలలో, 635 మంది పోలీస్ సర్వీసెస్‌కు, 51 మంది ఫైర్ సర్వీసెస్‌కు, 41 మంది సివిల్ డిఫెన్స్‌హెూమ్‌గార్డ్‌కు ,31మందికరెక్షనల్‌సర్వీసె స్‌కుచెందినవారు.

# జమ్ము కశ్మీర్‌లో క్లౌడ్‌బరస్ట్ 12 మంది భక్తులు మృతి

**జమ్ము కశ్మీర్:** జమ్ము కశ్మీర్ లో క్లౌడ్‌బరస్ట్ చోటు చేసుకుంది. దీంతో కిష్త్వార్‌లోని చోసిటీ లో మెరుపు వరదలు సంభవించాయి. ఈ వరదలకు 12 మంది భక్తులు వరద ప్రవాహంలో చిక్కుకుని మరణించారు. స్థానిక మాచైల్ మాతా మందిరానికి వెళ్లే యాత్ర ఇక్కడి నుంచే మొదలవుతుంది. మాచైల్ మాతా దర్శనం కోసం వెళ్లే క్రమంలో నది దాటుతుండగా ఈ ప్రమాదం



సంభవించింది. ప్రమాద సమయంలో చాలా మంది భక్తులు అక్కడ ఉన్నట్లు తెలిసింది. దీంతో బాధితుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనతో మాచైల్ మాతా యాత్ర ను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు.

# జెండా ఎగురవేస్తారా లేదా ఆవిష్కరిస్తారా వీటి మధ్య ఉన్న తేడా తెలుసా మీకు

మన దేశం ఆగస్టు 15, 2025న 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోనుంది. ఈ రోజు దేశవ్యాప్తంగా పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ సంస్థలు సహా అనేక చోట్ల జాతీయ జెండాను ఎగురవేయనున్నారు. స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన వీరులను స్మరించుకునే ఈ రోజు, మన జాతీయ జెండాను గౌరవంతో ఎగురవేసే సందర్భం కూడా. అయితే, స్వాతంత్ర దినోత్సవం సందర్భగా జెండా ఎగురవే యడం అని, గణతంత్ర దినోత్సవంలో జెండా ఆవిష్కరించడం అని ఎందుకు అంటారు? ఈ రెండింటి మధ్య ఉన్న తేడా ఏంటో ఇక్కడ తెలుసుకుందాం.తేడా ఏంటి?స్వాతంత్ర దినోత్సవం రోజున, అంటే ఆగస్టు 15న, మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తారు. ఈ ప్రక్రియలో జెండాను ఒక తాడుతో కింది నుంచి పైకి లాగుతారు. ఇది 1947లో బ్రిటిష్ పాలన నుంచి మనం స్వాతంత్ర్యం సాధించిన సందర్భాన్ని సూచిస్తుంది. జెండా కింది నుంచి పైకి ఎగరడం అంటే, మన దేశం స్వేచ్ఛ వైపు ఎదిగిన ప్రయాణాన్ని సంకేతాత్మకంగా చూపిస్తుంది. పైభాగంలో కట్టి. మరోవైపు గణతంత్ర దినోత్సవం రోజున, అంటే జనవరి 26న, రాష్ట్రపతి జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. ఈ సమయంలో జెండా అప్పటికే గుండు పైభాగంలో కట్టి ఉంటుంది. రాష్ట్రపతి దాన్ని విప్పి ఆవిష్కరిస్తారు. ఇది 1950లో భారత రాజ్యాంగం



అమలులోకి వచ్చిన సందర్భాన్ని, మన దేశం గణతంత్ర రాజ్యంగా మారిన గౌరవాన్ని సూచిస్తుంది. స్వాతంత్ర దినోత్సవం రోజు జెండా కింది నుండి పైకి ఎగురుతుంది. కానీ గణతంత్ర దినోత్సవం రోజు మాత్రం పైనుంచే ఆవిష్కరించబడుతుంది. ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియాలో జెండా నియమాలుమన జాతీయ జెండాను గౌరవించడం, సరైన విధంగా ఉపయోగించడం కోసం ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియాలో కొన్ని నియమాలు ఉన్నాయి. ఈ నియమాలు జెండా గౌరవాన్ని కాపాడటానికి, అవమానం జరగకుండా చూసేందుకు రూపొందించబడ్డాయి. జాతీయ జెండా నేలను, నీటిని తాకకూడదు. దాన్ని ఏ వస్తువులను తీసుకెళ్లడానికి లేదా పట్టుకోవడానికి ఉపయోగించకూడదు. కేవలం పువ్వులను మాత్రమే జెండా లోపల ఉంచాలి.జెండాను తలక్రిందులుగా ఎగురవేయకూడదు. కాషాయ రంగు పట్టీ ఎప్పుడూ పైన ఉండాలి. దీన్ని వాహనాలు, విమానాలు లేదా భవనాలపై కప్పుగా ఉపయోగించ కూడదు.జెండాను దుస్తులు, కుషన్లు లేదా న్యాప్‌కిన్‌లపై ముద్రించకూడ దు. అలాగే, దానిపై ఎలాంటి రాతలు లేదా టెక్స్ట్‌ను యాడ్ చేయకూడదు.చిరిగిన లేదా గజిబిజిగా ఉన్న జెండాను ఎగురవేయడం అగౌరవంగా భావిస్తారు. జెండా ఎప్పుడూ శుభ్రంగా, మంచి స్థితిలో ఉండాలి.జాతీయ జెండాను ప్రైవేట్ అంత్యక్రియల్లో డ్రేపరీగా ఉపయోగించకూడదు.ఎందుకు ప్రత్యేకం?స్వాతంత్ర దినోత్సవం కేవలం జెండా ఎగురవేయడం లేదా ఉత్సవాలు జరుపుకోవడం మాత్రమే కాదు. ఇది మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తుచేసుకునే రోజు. ఢిల్లీలోని ఎర్రకోట వద్ద ప్రధానమంత్రి జెండా ఎగురవేసి, దేశాన్ని ఉద్దేశించి ప్రసంగి స్తారు. ఈ సందర్భంలో దేశవ్యాప్తంగా పాఠశాలలు, కార్యాలయాలుసహాఅనేకప్రాంతాల్లో జాతీయ గౌరవంతో ఎగురవేస్తాయి.

# ఢిల్లీలో వర్షబీభత్సం బైక్‌పై చెట్టు కూలడంతో ఒకరు మృతి, ఇద్దరికి గాయాలు

**ఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీ ని భారీ వర్షం ముంచెత్తింది. ఇవాళ తెల్లవారుజామున కురిసిన ఎడతెరిపి లేని కుండపోత వర్షానికి నగరం మొత్తం స్తంభించిపోయింది. రోడ్లన్నీ నదులను తలపిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుచోట్ల



చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. ఈ వర్షబీభత్సానికి కల్కాజీ ప్రాంతంలో ఓ బైక్‌పై భారీ చెట్టు కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా.. మరో ఇద్దరు గాయపడ్డారు. సమీపంలోని మరో వాహనం కూడా దెబ్బతిన్నది.కాగా, ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలో గురువారం కురిసిన భారీ వర్షానికి జనజీవనం స్తంభించిపోయింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముందు రాజధానిలోని కీలక ప్రాంతాలు జలమయం కావడంతో అనేక అండర్‌పాస్‌లు నీటమునిగాయి. మరోవైపు ఢిల్లీకి వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. గత 24 గంటల్లో ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్‌లోని ప్రాథమిక వాతావరణకేంద్రంలో 13.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఆయా నగర్‌లో 57.4మి.మీ, పాలెంలో 49.4 మి.మీ, లోధి రోడ్డులో 12 మి.మీ, ప్రగతి మైదాన్‌లో 9 మి.మీ, పూసాలో 5 మి.మీ వర్షపాతం నమోదైనట్లు ఐఎండీ (%×వీణ%) తెలిపింది. వర్షం కారణంగా ఢిల్లీలో కనిష్ట ఉష్ణోగ్రతలు 23.6 డిగ్రీల సెల్సియస్‌కు తగ్గినట్లు ఐఎండీ తెలిపింది. ఇది సాధారణం కంటే 3.2 డిగ్రీలు తక్కువ. అదే సమయంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 32 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకునే అవకాశం ఉందని అంచనా వేసింది.

# నా భర్తను చంపిన గ్యాంగ్‌స్టర్‌ను యోగి ఆదిత్యనాథ్ మట్టుబెట్టారు: సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యే

**లక్నో:** యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌పై సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యే పూజా పాల్ ప్రశంసలు కురిపించారు. తన భర్తను చంపిన గ్యాంగ్‌స్టర్ అతిక్ అహ్మద్‌ను.. యోగి ఆదిత్యనాథ్ మట్టుబెట్టారని, దానికి థ్యాంక్స్ చెబుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. యూపీ అసెంబ్లీలో ఆమె మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. సీఎం యోగి



న్యాయం అందించారని, తన వేదనను ఎవరూ పట్టించుకోకున్నా.. ఆయన స్పందించారని, రాష్ట్ర రాజకీయాల్లో జీరో టాలరెన్స్ తీసుకువచ్చినట్లు ఆమె తెలిపారు. విజన్ డాక్యుమెంట్ 2047పై ఆమె ప్రసంగించారు. తన భర్త రాజ్ పాల్‌ను ఎవరు మర్డర్ చేశారో ప్రతి ఒక్కరికీ తెలుసు అని, తనకు న్యాయం చేసిన సీఎంకు ధన్యవాదులు చెబుతున్నట్లు ఆమె చెప్పారు. అతిక్ అహ్మద్ లాంటి నేరస్తులను చంపి ప్రయాగ్‌రాజ్‌లోని తన లాంటి ఎంతో మంది మహిళలకు సీఎం న్యాయం చేశారని ఎమ్మెల్యే పూజా పాల్ తెలిపారు.బీఎస్పీకి చెందిన మాజీ ఎమ్మెల్యే రాజు పాల్‌ను 2005, జనవరి 25వ తేదీన హత్య చేశారు. పూజా పాల్‌ను పెళ్లి చేసుకున్న కొన్ని రోజులకే ఆ మర్డర్ జరిగింది. గ్యాంగ్‌స్టర్ అతిక్ అహ్మద్ సోదరుడు అష్రఫ్‌తో ఉన్న రాజకీయ విబేధాల వల్ల హత్య జరిగినట్లు పోలీసులు తెలిపారు. ప్రయాగ్‌రాజ్ వెస్ట్ సీటు నుంచి ఉప ఎన్నికల్లో పోటీ చేసిన అష్రఫ్‌ను రాజు ఓడించారు. దీంతో రాజును హతమార్చినట్లు తెలుస్తోంది. ఈ మర్డర్ కేసులో కీలక సాక్షిగా ఉన్న ఉమేశ్ పాల్‌ను ఫిబ్రవరి 2023లో మర్డర్ చేశారు.

# ఎన్నికల వేళ అన్నాడీఎంకేకు ఎదురుదెబ్బ

- డీఎంకే గూటికి మాజీ ఎంపీ డాక్టర్ మైత్రేయన్
- స్టాలిన్ సమక్షంలో పార్టీ సభ్యత్వం స్వీకరణ

**చెన్నై:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రతిపక్ష అన్నాడీఎంకేకు ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన సీనియర్ నేత, మాజీ ఎంపీ, ప్రముఖ క్యాన్సర్ వైద్యనిపుణుడు మైత్రేయన్ డీఎంకేలో చేరారు. బుధవారం అన్నా అరివాలయానికి వెళ్లిన డాక్టర్ మైత్రేయన్.. డీఎంకే అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సమక్షంలో ఆ పార్టీ సభ్యత్వం స్వీకరించారు. స్టాలిన్ ఆయనకు సభ్యత్వ కార్డు అందజేసి, కండువా వేసి స్వాగతించారు. అన్నాడీఎంకేలో 2002 నుంచి మూడుసార్లు రాజ్యసభ సభ్యుడిగా మైత్రేయన్ సేవలందించారు. ఆ పార్టీ వ్యవస్థాపక కార్యదర్శిగాను పనిచేశారు.గత నెల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో తనకు సీటు వస్తుందని ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. పార్టీ అధిష్టానం ఆయనకు ఆ అవకాశం ఇవ్వకపోవడంతో కినుక వహించారు. ఈ నేపథ్యంలో బుధవారం ఆయన డీఎంకే తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి, మంత్రులు దురైమురుగన్, ఎం.సుబ్రమణ్యం, కేఎన్ నెహ్రూ, పార్టీ ప్రముఖులు ఆర్ఎస్ భారతి, ఇళంగోవన్ తదితరులు పాల్గొన్నారు. ఇటీవలే అన్నాడీఎంకేకు చెందిన మాజీ ఎంపీ అన్వర్‌రాజా కూడా డీఎంకేలో చేరిన విషయం తెలిసిందే. మైత్రేయన్ రాజకీయ పయనం.డాక్టర్ మైత్రేయన్ మొదట బీజేపీలో చేరి తన రాజకీయ పయనం ప్రారంభించారు. 1995 నుండి 1997 వరకు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా



పనిచేశారు. ఆ తర్వాత జయలలిత హయాంలో 1999లో అన్నాడీఎంకేలో చేరి, రాజ్యసభ సభ్యుడిగా మూడుసార్లు ఆ పార్టీ తరపున ఎన్నికయ్యారు. పార్టీ వ్యవస్థాపక కార్యదర్శిగా సేవలందించారు. జయ మృతి తర్వాత అన్నాడీఎంకే రెండువర్గాలుగా విడిపోయినప్పుడు మైత్రేయన్ మాజీ సీఎం పన్నీర్‌సెల్వం వైపు నిలబడ్డారు. దీంతో ఆయన్ని పార్టీ బహిష్కరించడంతో ఆయన 2023లో మళ్ళీ బీజేపీలో చేరారు. అయోమయంలో అన్నాడీఎంకే: మైత్రేయన్‌దబీజేపీతో పొత్తుపెటుకోవడం నచ్చక అన్నాడీఎంకే శ్రేణులు అయోమయంలో ఉన్నాయని, పార్టీ నేత ఎడప్పాడి పళనిస్వామి (ఈపీఎస్) నిరంకుశధోరణితో వ్యవహరిస్తున్నారని డాక్టర్ మైత్రేయన్ విమర్శించారు. సీఎంతో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ తన సేవలు ఉపయోగించుకోనందువల్లే డీఎంకే సభ్యత్వం స్వీకరించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగమిస్తోందని, విద్య, వైద్యం, సామాజిక సేవా రంగాల్లో ఆర్థికపరంగాను అభివృద్ధి చెందినట్లు కేంద్ర ప్రభుత్వమే వెల్లడించిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి చేసిన రాష్ట్ర స్వయంప్రతిపత్తి నినాదం స్టాలిన్ నాయకత్వంలో ఆచరణాత్మక మైందని, రాష్ట్ర హక్కుల కోసం తీవ్రంగా పోరాడుతున్నారని మైత్రేయన్ ప్రశంసించారు. వచ్చే యేడాది శాసనసభ ఎన్నికల్లో డీఎంకే కూటమి ఘనవిజయం సాధిస్తుందని, ఆ కూటమిని గెలిపించడానికి రాష్ట్ర ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని పేర్కొ న్నారు.. ఈ యేడాదే కాదు వచ్చే యేడాది కూడా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సెయింట్‌జార్జి కోటపై స్టాలిన్ జాతీయ పతాకాన్ని ఎగురవేయడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.ప్రస్తుతం అన్నాడీఎంకే ప్రధాన ప్రతిపక్షంగా తన కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహించ లేకపోయిందని, ఈపీఎస్ తొందరపడి బీజేపీతో పొత్తుపెట్టు కోవడం పలు అనుమానాలకు తావిచ్చే విధంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, అధికారంలో భాగస్వామ్యం కలిగి ఉంటామని కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా చేసిన ప్రకటనను పార్టీకి చెందినవారెవరూ ఖండించకుండా మౌనం పాటిస్తున్నారని, దీంతో పార్టీలో అయోమయ పరిస్థితులే కొనసాగుతున్నాయని, కొంతమంది స్వార్థపరులు పార్టీని కబళించేందుకు కూడా తీవ్ర ప్రయత్నాలు సాగిస్తున్నారని డాక్టర్ మైత్రేయన్ ఆరోపించారు.

# ఢిల్లీలో వీధి కుక్కలు తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ:** ఢిల్లీలో వీధి కుక్కల కేసులో ఆగస్టు 11వ తేదీన ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టులో పిటీషన్లు దాఖలయ్యాయి. ఆ పిటీషన్లపై ఇవాళ సుప్రీం ధర్మాసనం స్పందిస్తూ తీర్పును రిజర్వ్ చేసింది. ఢిల్లీలో వీధి కుక్కలు కనిపించకుండా చేయాలని, వాటిని షెల్టర్‌హాజ్‌లకు తరలించాలని సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో



సుప్రీం తీర్పును ఖండిస్తూ పలు పిటీషన్లు దాఖలు అయ్యాయి. గత ఆదేశాలపై ఇవాళ ధర్మాసనం స్టే ఇవ్వలేదు. కానీ తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు చెప్పింది. జస్టిస్ విక్రమ్ నాథ్, సందీప్ మెహతా, ఎన్వీ అంజారియాలతో కూడిన ధర్మాసనం గత తీర్పుపై స్టే ఇవ్వలేదు.కేంద్ర ప్రభుత్వం తరపున సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. ప్రజాస్వామ్యంలో కొందరు తమ స్వరాన్ని వినిపిస్తారని, కొందరు మౌనంగా వేదన అనుభవిస్తారని, కొందరు మటన్, చికెన్ తింటూ.. యానిమల్ లవర్స్ అని చెప్పుకుంటారని, ఈ సమస్యను పరిష్కరించాలని, కుక్క కాటుతో చిన్నారులు చనిపోతున్నారని, స్టెరిలైజేషన్‌తో రేబిస్‌ను ఆపలేకపోతున్నారని, వ్యాక్సిన్లు ఇచ్చినా ఇది సాధ్యం కావడం లేదని ప్రభుత్వం కోర్టులో వాదించింది. డబ్ల్యూహెచ్‌వో నివేదిక ప్రకారం ప్రతి ఏడాది 305 మంది కుక్క కాటుకు బలి అవుతున్నారని, దీంట్లో ఎక్కువ మంది 15 ఏళ్ల లోపువారే ఉన్నట్లు చెప్పారు. జంతువులను ఎవరూ ద్వేషించరని, కుక్కలను చంపాల్సిన అవసరం లేదని, కానీ వాటిని వేరు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని, పేరెంట్స్ తమ పిల్లల్ని బయటకు పంపలేకపోతున్నారని సొలిసిటర్ జనరల్ తెలిపారు.ప్రాజెక్ట్ కైండ్‌నెస్ ఎన్జీవో తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదించారు. ఆగస్టు 11వ తేదీన ఇచ్చిన తీర్పుపై స్టే ఇవ్వాలని కోరారు. వీధి కుక్కల కోసం మున్సిపల్ కార్పొరేషన్ ఏమైనా షెల్టర్ హెూమ్‌లు నిర్మించిందా అని ప్రశ్నించారు. కుక్కలను స్టెరిలైజ్ చేస్తున్నారా అని అడిగారు. నిధులను మళ్లించారు, కానీ షెల్టర్ హెూమ్‌లను కట్టలేదన్నారు. కుక్కలను మాత్రం రౌండప్ చేసి తీసుకెళ్లుతున్నట్లు చెప్పారు.

# 50 నియోజకవర్గాలపై బీజేపీ దృష్టి

- ఇప్పటికే ఆయా స్థానాలను గుర్తించిన నేతలు


**చెన్నై:** రాష్ట్రంలో గట్టిగా నిలదొక్కుకోవాలనే ఆకాంక్ష, బలమైన మిత్రపక్షాలు జతకట్టపోవడం, కూటమిలో బోలెడన్ని స్థానాలున్న నేపథ్యంలో ఈ సారి ఎన్నికల్లో అధిక స్థానాల్లో పోటీ చేయాలని బీజేపీ భావిస్తోంది. ఇందులో భాగంగా ఈసారి 50 చోట్ల పోటీ చేయాలనే ఆలోచనలో ఉంది. తమకు బలమున్న స్థానాలను ఇప్పటికే గుర్తించిన బీజేపీ రాష్ట్ర నాయకత్వం... ఆ మేరకు జాబితా సిద్ధం చేసినట్లు తెలిసింది. అన్నాడీఎంకేపై ఒత్తిడి తెచ్చి, ఆ మేరకు స్థానాలను చేజిక్కించుకోవాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం.అంతేగాక రాజధాని చెన్నైలో ఈ సారి ఎలాగైనా బోణీ కొట్టాలని కూడా బీజేపీ నాయకత్వం అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. గత లోక్‌సభ ఎన్నికల్లో అన్నాడీఎంకే, బీజేపీ వేర్వేరుగా పోటీ చేయడంతో డీఎంకే లబ్ధి పొందింది. ఆరణి, కళ్లకుర్చి, విల్లుపురం, నామక్కల్, కోయంబత్తూరు, ధర్మపురి, కృష్ణగిరి, కడలూరు, చిదంబరం, తెన్‌కాశి, విరుదునగర్ తదితర నియోజకవర్గాల్లో అన్నాడీఎంకే-బీజేపీ అభ్యర్థుల ఓట్లను లెక్కిస్తే.. విజయం సాధించిన అభ్యర్థుల కన్నా అధికంగా వున్నట్లు తేలింది.దీంతో ఆయా నియోజకవర్గాల్లో ఈ రెండు పార్టీలు విడిపోవడం వల్లనే నష్టపోయినట్లు స్పష్టమైంది. చెన్నైలోని 18



నియోజకవర్గాల్లో 13 చోట్ల తాము రెండో స్థానంలో వుంటామని బీజేపీ నేతలు చెబుతున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో అసెంబ్లీ నియోజకవర్గాల వారికి తమకు వచ్చిన ఓట్లను లెక్కించుకుని, ఆ మేరకు అడుగులు వేస్తున్నట్లు సమాచారం. గత అసెంబ్లీ ఎన్నికల్లో 20 చోట్ల పోటీ చేసిన బీజేపీ 4 స్థానాలను కైవసం చేసుకోగలిగింది. ఈసారి మాత్రం 50 స్థానాల్లో పోటీ చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ నేతృత్వంలోని నాయకత్వం కృతనిశ్చయంతో ఉంది.అన్నాడీఎంకే దరిచేరనీయక, సొంత పార్టీ ఏర్పాటుకు స్థోమత లేక డీలాపడిన దివంగత ముఖ్యమంత్రి జయలలిత నెచ్చెలి శశికళ.. రాష్ట్ర వ్యాప్త పర్యటనకు సిద్ధమవుతున్నారు. అక్రమాస్తుల కేసులో అరెస్టైన అనంతరం శశికళకు ప్రాభవంతో పాటు అన్నాడీఎంపై పూర్తిగా పట్టుపోయింది. జైలు నుంచి వచ్చాక మళ్లీ అన్నాడీఎంకేలోకి అడుగు పెట్టేందుకు ఆమె చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. అయితే అన్నాడీఎంకేలోని అసంతుష్ట నేతలంతా మళ్లీ ఒక్కటవుతారని,పార్టీకి పూర్వ వైభవం వస్తుందంటూ ఆమె వరుసగా అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి హెూదాలో ప్రకటనలు గుప్పిస్తూనే వున్నారు. కానీ ఎక్కడా ఆ ప్రయత్నాలు సఫలమైనట్లు కనిపించడం లేదు. ఆమె నమ్ముకున్న బీజేపీ గానీ, ఆమెకు నమ్మకద్రోహం చేసిన నేతలు గానీ ఆమెను దరి చేర్చుకునే అవకాశాలు కూడా కనిపించడం లేదు. చివర్లో ఆమె పంచన చేరిన ఓపీఎసకు గానీ, బంధువు టీటీవీ దినకరన్ గానీ ఆమెను బలోపేతం చేసే పరిస్థితి లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో శశికళ రాష్ట్ర వ్యాప్త పర్యటన చేయాలని నిర్ణయించు కున్నారు. తద్వారా తన ప్రత్యర్థులను పరోక్షంగా నష్టపరిచేందుకు సన్నాహాలు చేసుకుంటున్నట్లు సమాచారం.

# 2030 కామన్వెల్త్‌కు భారత్ బిడ్ రేసులో అహ్మదాబాద్, భువనేశ్వర్

## ఐవోఏ ఎస్‌జీఎమ్‌లో ఆమోదం



**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక కామన్వెల్త్ గేమ్స్(2030) ఆతిథ్య రేసులో భారత్ నిలిచింది. ఇప్పటి వరకు పోటీలో ఉన్న కెనడా తప్పుకోవడంతో వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంేందుకు భారత ఒలింపిక్ సమాఖ్య(ఐవోఏ) వేగంగా పావులు కదిపింది. అనుకున్నదే తడవుగా జరిగిన ఐవోఏ ప్రత్యేక సర్వసభ్య సమావేశం(ఎస్‌జీఎమ్)లో 2030 కామన్వెల్త్ గేమ్స్‌కు బిడ్డింగ్ వేసేందుకు ఆమోదముద్ర వేసింది. దిగ్గజ అథ్లెట్ పిటీ ఉష అధ్యక్షతన జరిగిన ఐవోఏ ఎస్‌జీఎమ్‌లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 2010 తర్వాత తిరిగి కామన్వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యమివ్వాలన్న పట్టుదలతో ఉన్న భారత్ ఆ దిశగా మరో కీలక అడుగు వేసింది. దీనికి తోడు 2036 ఒలింపిక్స్ ఆతిథ్య రేసులో ఉన్న భారత్ కామన్వెల్త్ గేమ్స్‌ను అందుకు సన్నాహకంగా భావిస్తున్నది. అహ్మదాబాద్ ఆతిథ్య నగరంగా గేమ్స్ నిర్వహించేందుకు ఇప్పటికే ఐవోఏ తమ సూత్రప్రాయ అంగీకారాన్ని తెలిపింది. అయితే ఈనెల 31లోగా భారత్ తుది బిడ్ సమర్పించాల్సి ఉంటుంది. 2030 కామన్వెల్త్ గేమ్స్ కోసం అహ్మదాబాద్‌తో పాటు భువనేశ్వర్, ఢిల్లీ పోటీపడుతున్నాయి. అర్ధగంటలోనే ముగిసిన ఎస్‌జీమ్ తర్వాత ఐవోఏ చీఫ్ పిటీ ఉష మీడియాతో మాట్లాడుతూ 'కామన్వెల్త్ గేమ్స్ ఆతిథ్యంపై ఎస్‌జీఎమ్‌లో అందరం ఏకగ్రీవ నిర్ణయం తీసుకోవడం సంతోషంగా ఉంది. సన్నాహకాలు ముందుకు సాగుతాయి. ఆతిథ్య నగరం రేసులో అహ్మదాబాద్ మాత్రమే కాదు.. భువనేశ్వర్, ఢిల్లీలోనూ మెరుగైన వసతులు ఉన్నాయి. ఏ వేదికలో గేమ్స్ జరుగుతాయనేది త్వరలో ప్రకటిస్తాం. 2010లో కామన్వెల్త్ గేమ్స్ నిర్వహించిన అనుభవం భారత్‌కు ఉంది. ఒకవేళ 2030 ఆతిథ్య హక్కులు మనకు దక్కితే అందుకు తగ్గట్లు ప్రణాళికలు రచించుకుంటాం'అని ఆమె పేర్కొంది. ఇదిలా ఉంటే ఐవోఏ సీఈవో రఘురామ్ అయ్యర్ స్పందిస్తూ 'కామన్వెల్త్ ఆతిథ్యంపై ఇప్పుడే ఏం చెప్పలేం. 2030 కామన్వెల్త్ కోసం ఎన్ని దేశాలు పోటీపడుతున్నాయో ఇంకా తేలాల్సి ఉంది. కెనడా తప్పుకోవడం ఒక రకంగా భారత్ అవవకాశాలను మెరుగుపర్చింది'అని అన్నాడు. మెడల్ ఈవెంట్స్‌తో:ఆర్థికపరమైన కారణాల వల్ల 2026లో గ్లాస్గోలో జరిగే కామన్వెల్త్ గేమ్స్ నుంచి కొన్ని ఈవెంట్లను తప్పించగా, భారత్ మాత్రం అన్ని మెడల్ ఈవెంట్స్ నిర్వహించేందుకు సిద్ధమని పేర్కొంది. ముఖ్యంగా భారత్‌కు పతక అవకాశాలు మెరుగ్గా ఉన్న షూటింగ్, ఆర్చరీ, రెజ్లింగ్‌తో పాటు సంప్రదాయక క్రీడలైన కబడ్డీ, ఖోఖో, యోగాను కూడా చేర్చేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు ఐవోఏ సంయుక్త కార్యదర్శి కల్యాణ్ చౌబే పేర్కొన్నాడు. డైరెక్టర్ డారెన్ హాల్ ఆధ్వర్యంలో కామన్వెల్త్ స్పోర్ట్ ప్రతినిధులు ఇటీవలే అహ్మదాబాద్‌ను సందర్శించి వసతులను పరిశీలించారు. ముఖ్యంగా టోర్నీ ఆతిథ్యానికి సరిపోయే విధంగా వసతుల విషయంలో స్థానిక ప్రభుత్వ అధికారులను కామన్వెల్త్ ప్రతినిధులు పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓవరాల్‌గా వారి నుంచి మెరుగైన స్పందన వచ్చిందని, కామన్వెల్త్ గేమ్స ఆతిథ్యంపై జనరల్ బాడీలో చర్చించడం మిగిలిందని చౌబే తెలిపాడు. అయితే ఈనెలాఖరులో లేదా సెప్టెంబర్‌లో కామన్వెల్త్ స్పోర్ట్ భారీ బృందం మరోమారు అహ్మదాబాద్‌ను సందర్శించే అవకాశముందని స్పష్టం చేశాడు. ఇదిలా ఉంటే 2026 కామన్వెల్త్ గేమ్స్‌కు వేదికైన గ్లాస్గోలో నవంబర్‌లో ఆఖరి జరగనుంది. ఇందులో 2030 ఆతిథ్య దేశం అధికారికంగా ఖరారు కానుంది. అయ్యర్ జీతం 13 లక్షలు ఐవోఏ సీఈవో రఘురామ్ అయ్యర్ నెలజీతానికి ఎస్‌జీఎమ్‌లో ఆమోదముద్ర పడింది. తొలుత అయ్యర్ నెలకు రూ. 20లక్షలు ప్రతిపాదించినా..చివరికి 13 లక్షలకు ఓకే అయినట్లు తెలిసింది. దీంతో ఇన్ని రోజులుగా అయ్యర్ పదవీపై కొనసాగుతున్న సందిగ్ధతకు ఎట్టకేలకు తెరపడింది. దీనికి తోడు 2023-24 వార్షిక సంవత్సరానికి సంబంధించిన పద్దులకు జనరల్ బాడీ ఆమోదముద్ర వేయగా, 2024-25ఏడాదికిఆడిటర్‌ను నియమించారు.

# నీ గురించి నీకు తెలియడం లేదు

## – ఆకాశ్ దీప్‌నకు గంభీర్ మద్దతు




**ఢిల్లీ:** ఇంగ్లండ్‌తో సిరీస్‌లో బంతితో పాటు బ్యాట్‌తోనూ అంచనాలకు మించి రాణించిన టీమ్‌ఇండియా పేసర్ ఆకాశ్ దీప్ భారత హెడ్‌కోచ్ గౌతం గంభీర్ తనకు మద్దతుగా నిలిచాడని అన్నాడు. తనకంటే ఎక్కువ గంభీర్ తనను నమ్మాడని చెప్పాడు. ఓ వార్తా చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆకాశ్ మాట్లాడుతూ.. 'నీ సామర్థ్యం గురించి నీకు తెలియడం లేదు. చూడు.. నేను చెబుతున్నా. నువ్వు చేయగలవు. నువ్వు ఎప్పటికీ ఇదే స్ఫూర్తితో ఆడు' అని గంభీర్ తనతో చెప్పినట్టు తెలిపాడు. 'గౌతీ భాయ్ (గంభీర్) నిత్యం మాలో స్ఫూర్తి నింపుతుండేవాడు. అతడు నన్ను నాకంటే ఎక్కువగా నమ్మాడు' అని ఆకాశ్ చెప్పాడు.

# సచిన్ కొడుకు అర్జున్ టెండూల్కర్ నిశ్చితార్థం అమ్మాయి ఎవరో తెలుసా





మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నాడు. 25 సంవత్సరాల అర్జున్ కు బుధవారం (ఆగస్టు 13) ఎంగేజ్‌మెంట్ అయినట్టు వార్తలు వస్తున్నాయి .ముంబైకు చెందిన బడా వ్యాపారవేత్త రవి ఘాయ్ మనవరాలు సాన్యా చందోక్ తో అర్జున్ నిశ్చితార్థం అయినట్టు తెలుస్తోంది. ఈ వేడుకకు ఇరు కుటుంబ సభ్యులు మాత్రమే హాజరయ్యారని సమాచారం. రెండు కుటుంబాల సన్నిహితులు, స్నేహితుల సమక్షంలో అర్జున్, సాన్యా చందోక్ ఉంగరాలు మార్చుకున్నట్టు సమాచారం. అయితే ఈ వేడుక గురించి టెండూల్కర్ కుటుంబ సభ్యులు మాత్రం ఇప్పటివరకు అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. ముంబైలోని బడా వ్యాపారవేత్త అయిన రవి ఘాయ్ మనుమరాలే ఈ సాన్యా చందోక్. రవి ఘాయ్ కుటుంబం ముంబైలోని హాస్పిటాలిటీ రంగంలో ఉంది. వీరికి ఇంటర్ కాంటినెంటల్ మెరైన్ డ్రైవ్ హోటల్‌తో పాటూ బ్రూక్లిన్ క్రీమరీ ఐస్‌క్రీమ్ వ్యాపారం, ఇంకా పలు ఇతర బిజినెస్‌లు కూడా ఉన్నాయి . ప్రస్తుతం దేశవాళీ క్రికెట్‌లో గోవాకు ప్రాతినిధ్యం వహిస్తున్న అర్జున్ టెండూల్కర్ జాతీయ జట్టులోకి వచ్చేందుకు ఎంతగానో కష్టపడుతున్నాడు. లెఫ్టార్మ్ పేసర్, బ్యాటర్ అయిన అర్జున్ ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో ఇప్పటివరకు 37 వికెట్లు తీసి, 532 పరుగులు చేశాడు. ఐపీఎల్‌లో ముంబైకి ప్రాతినిధ్యం వహిస్తున్న అర్జున్‌కు తుది జట్టులో చోటు దక్కడం లేదు. ఇప్పటివరకు 24 టీ-20లు ఆడిన అర్జున్ 27 వికెట్లు తీసి 119 పరుగులు చేశాడు.

# లియాండర్ పేస్ తండ్రి మేటి హాకీ ప్లేయర్ వెసీ పేస్ కన్నుమూత



కోల్‌కతా: భారత హాకీ జట్టు మాజీ ఆటగాడు వెసీ పేస్కన్నుమూశారు. 1972లో ముచిచ్ లో జరిగిన ఒలింపిక్స్ క్రీడల్లో ఆడిన భారత జట్టుకు ఆయన ప్రాతినిధ్యం వహించాడు. ఆ మెగా క్రీడల్లో ఇండియా హాకీ జట్టుకు కాంస్య పతకం దక్కింది. దిగ్గజ టెన్నిస్ ప్లేయర్ లియాండ్ పేస్ తండ్రి ఈయనే. వెసీ పేస్ వయసు 80 ఏళ్లు. గురువారం ఆయన తుది శ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. వెసీ పేస్ పార్కిన్సన్ వ్యాధితో బాధపడుతున్నారు. కోల్‌కతాలోని సిటీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. భారత క్రీడా చరిత్రలో వెసీ పేస్‌కు ప్రత్యేక స్థానం ఉన్నది. భారత హాకీ జట్టులో ఆయన మిడ్‌ఫీల్డర్‌గా ఆడాడు. ఫుట్‌బాల్, క్రికెట్, రగ్బీ లాంటి అనేక క్రీడల్లోనూ వెసీ పేస్‌కు ప్రావీణ్యం ఉన్నది. 1996 నుంచి 2022 వరకు ఇండియన్ రగ్బీ ఫుట్‌బాల్ యూనియన్ అధ్యక్షుడిగా ఉన్నారు. స్పోర్ట్స్ మెడిసిన్ డాక్టర్‌గా కూడా ఆయనకు గుర్తింపు ఉన్నది. అనేక క్రీడా సంఘాలకు మెడికల్ కన్సల్టెంట్‌గా చేశారు. ఆసియా క్రికెట్ మండలి, బీసీసీఐ, డేవిస్ కప్ జట్టుకు మెడికల్ కన్సల్టెంట్‌గా చేశారు.

# ఏ ఐ ఎఫెక్ట్ ఒరాకిల్‌లో ఉద్యోగాల కోత




ప్రపంచ వ్యాప్తంగా లేఆఫ్స్ పర్వం కొనసాగుతోంది. ఆర్థిక అస్థిరతతో గ్లోబల్ మార్కెట్లలో ఒత్తిడి, లాభాల క్షీణత, ఏఐ వినియోగం పెరగడం.. వెరసి కంపెనీలు ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగా పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఇప్పటికే టీసీఎస్, మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, మెటా వంటి పలు దిగ్గజ ఐటీ సంస్థలు పెద్ద మొత్తంలో ఉద్యోగులను తొలగించిన విషయం తెలిసిందే. తాజాగా అమెరికాకు చెందిన ప్రముఖ దిగ్గజ సాఫ్ట్‌వేర్ సంస్థ ఒరాకిల్ ఉద్యోగుల తొలగింపుకు సిద్ధమైంది. తన క్లౌడ్ విభాగంలో ఉన్నత స్థాయి ఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని తొలగింపులు చేపట్టినట్లు బ్లూమ్‌బర్గ్ నివేదించింది. ఏఐకి పెద్ద పీట వేస్తూ.. 500 బిలియన్ డాలర్ల నిధులు సమకూర్చుకునేందుకు వీలుగా సంస్థ ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. అయితే, ఎంత మంది ఉద్యోగులపై లేఆఫ్స్ ప్రభావం పడిందన్న విషయంపై మాత్రం క్లారిటీ లేదు. కాగా, అమెజాన్, మైక్రోసాఫ్ట్, ఒరాకిల్ వంటి క్లౌడ్, డేటా సెంటర్ల దిగ్గజాలు ఏఐ మోడల్స్‌పై ఆధారపడటానికి ఎక్కువగా మొగ్గు చూపుతున్నాయి. ఈ క్రమంలో పెరుగుతున్న నిర్వహణ వ్యవయాలనుచేపట్టినట్లు బ్లూమ్‌బర్గ్ నియంత్రించేందుకు వీలుగా ఉద్యోగుల తొలగింపు చేపడుతున్నాయి. ఇప్పటికే మైక్రోసాఫ్ట్ ఈ ఏడాది దాదాపు 15 వేల మందిని తొలగించింది. ఇక అమెజాన్ 2022 నుంచి ఇప్పటి వరకూ 27 వేల మం దికిపైగా ఉద్యోగులను తొలగించింది. రానున్న రోజుల్లో మరింత మందిని తొలగించేందు కుఅమెజాన్ సిద్ధమవుతున్నట్లు సమాచారం.

# మినిమమ్ బ్యాలెన్స్‌పై వెనక్కి తగ్గిన ఐసీఐసీఐ లిమిట్‌ను ఎంతకు తగ్గించిందో తెలుసా




ఐసీఐసీఐ బ్యాంక్ మినిమమ్ బ్యాంక్ పరిమితిపై వెనక్కి తగ్గింది. పట్టణ ప్రాంతాల్లో కొత్తగా తీసిన ఖతాదారులకు సేవింగ్ అకౌంట్స్‌లో మినిమమ్ బ్యాలెన్స్ రూ. 50వేల పరిమితిని నిర్ణయించిన విషయం తెలిసిందే. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నది. ఆగస్టు నుంచి మెట్రోనగరాల్లో తెరిచిన సేవింగ్ అకౌంట్లపై పరిమితిని ఐదు రెట్లు పెంచింది. ఈ మేరకు ఐసీఐసీఐ బ్యాంక్ తన వెబ్‌సైట్‌లో విడుదల చేసిన నోటీసుల్లో కస్టమర్ల నుంచి వచ్చిన విలువైన అభిప్రాయాల ఆధారంగా అంచనాలు, ప్రాధాన్యానికి అనుగుణంగా నిబంధనలు సవరించినట్లు తెలిపింది. గతంలో సవరిస్తూ జారీ చేసిన ఉత్తర్వును సంహరించుకుంటున్నట్లు పేర్కొంది. మెట్రోల్లో రూ. 15వేలు, పట్టణాల్లో రూ. 7500, గ్రామీణ ప్రాంతాల్లో రూ. 2500 కనీస బ్యాలెన్స్‌గా నిర్ణయించినట్లు తెలిపింది. అంతకు ముందు రూ. 5వేలు, రూ, 2వేలుగా ఉండేది. మునుపటి పరిమితితో పోలిస్తే కనీస బ్యాలెన్స్ పరిమితిని 50శాతం పెంచింది. కొత్త నిబంధనలు సాలరీ అకౌంట్స్, సీనియర్ సిజిటన్ అకౌంట్స్, పెన్షనర్స్, ప్రైమరీ సేవింగ్ డిపాజిట్ అకౌంట్స్‌కు వర్తించవని పేర్కొంది. అయితే, జులై 31కి ముందు తీసిన ఖాతాలపై కొత్త నిబంధనలు ఎలాంటి ప్రభావం ఉండదని పేర్కొంది. ఇదిలా ఉండగా.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా బ్యాంక్, ఇండియన్ బ్యాంక్‌తో సహా చాలా ప్రభుత్వ రంగ బ్యాంకులు కనీస మొత్తంపై జరిమానాను తొలగించడం, తగ్గించిన విషయం తెలిసిందే. మినిమమ్ బ్యాలెన్స్ అనేది ఖాతాల్లో నిర్వహించాల్సిన కనీస మొత్తం. బ్యాలెన్స్ తక్కువగా ఉంటే బ్యాంకులు ఆరు శాతం.. గరిష్టంగా రూ. 500 (ఏది తక్కువైతే అది) జరిమానాగా విధించే అవకాశం ఉంది. ఐసీఐసీఐ బ్యాంక్ నగదు లావాదేవీలకు సంబంధించిన రూల్స్‌ను మార్చింది. కస్టమర్లు నెలకు మూడుసార్లు ఉచితంగా నగదును డిపాజిట్ చేయొచ్చు. మొత్తం రూ. లక్ష వరకు ఉంటుంది. దాని కంటే ఎక్కువ డిపాజిట్లు, లావాదేవీలపై రూ. 150 లేదంటే రూ. 1000 డిపాజిట్ చేసినందుకు రూ. 3.50 (ఏది ఎక్కువైతే అది) వసూలు చేయనున్నది.

# భారీగా మినిమమ్ బ్యాలెన్స్‌ను పెంచేసిన హెచ్‌డీఎఫ్‌సీ




ఇటీవల ఐసీఐసీఐ బ్యాంక్ భారీగా అకౌంట్ మినిమమ్ బ్యాలెన్స్ లిమిట్‌ను భారీగా పెంచేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సైతం అదే బాటలో నడుస్తున్నది. కొత్తగా తీయనున్న సేవింగ్ అకౌంట్ల కనీస బ్యాలెన్స్ పరిమితిని పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. ఆగస్టు ఒకటి నుంచి తెరిచిన ఖాతాలకు ఈ రూల్ వస్తుందని పేర్కొంది. బ్యాంక్ నిర్ణయం నేపథ్యంలో ఆగస్టు ఒకటి తర్వాత సేవింగ్ అకౌంట్ తెరిచిన ఖాతాదారులందరూ తప్పనిసరిగా నెలవారీ మినిమమ్ బ్యాలెన్స్‌ను రూ. 25వేలు నిర్వహించాల్సి ఉంటుంది. ఖాతాలో తక్కువగా ఉంటే.. జరిమానా విధించనున్నది. గతంలో బ్యాంకు కనీస మినిమమ్ బ్యాలెన్స్ పరిమితి రూ. 10 వేలుగా ఉండేది. ఈ కొత్త నిబంధనలను అన్ని ప్రధాన మెట్రో నగరాలు, పట్టణాల్లో అమలు చేస్తున్నది. గతంలో తీసిన ఖాతాలపై ఎలాంటి ప్రభావం ఉండదని పేర్కొంది. ఇంతకు ముందు ఐసీఐసీఐ బ్యాంక్ కనీస బ్యాలెన్స్ పరిమితిని రూ. 10వేల నుంచి రూ. 50వేలకు పెంచిన విషయం తెలిసిందే. అయితే, వెల్లువెత్తిన నిరసనల నేపథ్యంలో ఐసీఐసీఐ బ్యాంక్‌కు వెనక్కి తగ్గింది. పరిమితిని రూ. 15వేలకు తగ్గించింది. మరో వైపు తక్షణ చెల్లింపు సర్వీస్ ద్వారా ఆన్‌లైన్‌లో రూ. 25వేల కంటే ఎక్కువగా డబ్బులు బదిలీ చేస్తే ఫీజులు వసూలు చేయాలని ఎస్‌బీఐ నిర్ణయించింది. ఆగస్టు 15 నుంచి ఈ నిబంధన అమలులోకి రానున్నది. ప్రస్తుతం రూ. 25వేల నుంచి రూ. లక్షల వరకు పంపితే రూ. 2 వసూలు చేస్తుండగా.. రూ. 2లక్షల వరకు పంపితే రూ. 6.. రూ. 2లక్షల నుంచి రూ. 5లక్షల వరకు ట్రాన్స్‌ఫర్ చేస్తే రూ. 10(జీఎస్టీ అదనం)గా వసూలు చేస్తున్నది.

# ఎల్‌ఐసీలో 3 శాతం వాటా విక్రయం

## – రూ. 17,000 కోట్ల వరకు సమీకరణ




**న్యూఢిల్లీ:** ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌లో కేంద్రం 2.5-3 శాతం వాటా విక్రయించాలని భావిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియలో భాగంగా ఎల్‌ఐసీలో తొలి విడతగా మోదీ సర్కారు ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా ఈ వాటాను విక్రయించాలనుకుంటోంది. ఇందుకు సంబంది ంచి వచ్చే రెండు వారాల్లోగా రోడ్‌షోలను ప్రారంభించనున్నట్లు తెలిసింది. మోతీలాల్ ఓస్వాల్, ఐడీబీఐ క్యాపిటల్ ఈ ప్రక్రియకు మర్చంట్ బ్యాంకర్లుగా వ్యవహరించే అవకాశం ఉంది. రోడ్‌షో అనంతరం విక్రయించనున్న వాటా, ధరలపై ప్రభుత్వం తుది నిర్ణయానికి రానుందని తెలిసింది. బుధవారం ఎల్‌ఐసీ షేరు 3.5% తగ్గి రూ. 884.30 వద్ద ముగిసింది. ఈ లెక్కన కంపెనీలో వాటా విక్రయం ద్వారా ప్రభుత్వం రూ. 14,000-17,000 కోట్ల వరకు సమీకరించే అవకాశం ఉంది. ఇప్పటి వరకు ఉన్న ఉచిత ఐఎంపీఎస్ చెల్లింపుల పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 25,000కు కుదించారు. ఆగస్టు 15 నుంచి ఆన్‌లైన్ ద్వారా రూ. 25,000 నుంచి రూ. లక్ష వరకు జరిగే ఐఎంపీఎస్ చెల్లింపులపై రూ. 2ంజీఎసటీ, రూ. లక్ష నుంచి రూ. 2 లక్షల వరకు జరిగే చెల్లింపులపై రూ. 6ంజీఎసటీ, రూ. 2 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకు జరిగే చెల్లింపులపై రూ. 10ంజీఎసటీ వసూలు చేయనున్నట్టు ఎస్‌బీఐ తెలిపింది. ఇక బ్రాంచిల ద్వారా జరిగే ఐఎంపీఎస్ చెల్లింపులపై వసూలు చేసే ఛార్జీల్లో మాత్రం ఎలాంటి మార్పులు లేవు. ఎప్పటిలానే ఈ చెల్లింపులపై కనిష్ఠంగా రూ. 2ంజీఎసటీ, గరిష్ఠంగా రూ. 20ంజీఎసటీ వసూలు చేస్తారు. అయితే వేతన ఖాతాదారులకు మాత్రం ఎప్పటిలా ఈ సేవలు ఉచితమని ఎస్‌బీఐ తెలిపింది. కెనరా బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంకు కూడా ఆగస్టు 15 నుంచి తమ ఐఎంపీఎస్ ఛార్జీలను సవరిస్తున్నాయి. ప్రస్తుతం ఎల్‌ఐసీలో కేంద్ర ప్రభుత్వం 96.5% వాటా కలిగి ఉంది. ఎల్‌ఐసీ తన పబ్లిక్ షేర్‌హోల్డింగ్ వాటాను ప్రస్తుతమున్న 3.5% నుంచి 2027 మార్చి 16 నాటికి 10 శాతానికి పెంచుకోవాలని సెబీ ఆదేశించింది. ఈ నేపథ్యంలో కేంద్రం ఎల్‌ఐసీలో వాటాల ఉపసంహరణకు సిద్ధమయింది. ఈ ఆర్థిక సంవత్సరంలో పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా రూ. 47,000 కోట్ల ఆదాయాన్ని సమకూర్చుకోవాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో మూడో వంతు వరకు ఎల్‌ఐసీ వాటా ద్వారానే సమకూరే అవకాశం ఉంది.

